# క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption

హైదరాబాద్
21-4-2026
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:16
సంచిక: 33

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన రూటే సెపరేటు అంటున్నారు. కాంగ్రెస్ పార్టీ నేతగా, ఓ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్.. తమ ప్రత్యర్థి, పచ్చగడ్డి వేస్తే భగ్గుమనేంత రాజకీయ వైరం ఉన్న బీజేపీ నేతలతో స్నేహం చేస్తున్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లుపై లోక్ సభలో మోదీ సర్కారును ఓడించిన మరుసటి రోజే ఎన్డీయే నేతలతో కలిపి బ్రేక్ ఫాస్ట్ భేటీకి హాజరయ్యారు. దీంతో రెండు కూటముల నేతలూ రేవంత్ తీరుపై ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

## అక్కడా ఉంటా.. ఇక్కడా ఉంటా



- ఆసక్తికరంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైఖరి
- కాంగ్రెస్ సీఎంగా ఉంటూ ఎన్డీయే పార్టీల నేతలతో స్నేహం
- శ్రీ తెలుగు రాష్ట్రాల ఎంపీలు, కేంద్రమంత్రులతో సమావేశం
- కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ ఇచ్చిన బ్రేక్ ఫాస్ట్ భేటీకి హాజరు
- మహిళా రిజర్వేషన్ బిల్లుపై లోక్ సభలో మోదీ సర్కారును
- ఓడించిన మరుసటి రోజే ఎన్డీయే నేతలతో కలిపి ప్రత్యక్షం

**క్రైమ్ మిర్రర్, హైదరాబాద్:**
జాతీయ రాజకీయాల్లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పుడు సెంటర్ ఆఫ్ అట్రాక్షన్ గా నిలుస్తున్నారు. ఎన్డీఏ నేతలతో ఆయన నెరపుతున్న స్నేహం జాతీయ మీడియాను విశేషంగా ఆకర్షిస్తోంది. ప్రధానంగా కేంద్రం తీసుకువచ్చిన డీలిమిటేషన్ బిల్లుపై తొలి నుంచి తీవ్ర వ్యతిరేక స్వరం వినిపించిన రేవంత్ రెడ్డి ఇతర దక్షిణాది సీఎంలను కూడా కార్యోన్ముఖులు చేశారని అంటున్నారు. దీంతో అటు కాంగ్రెస్ పార్టీలో ఒక్కసారిగా రేవంత్ రెడ్డికి

- మిగతా 2వ పేజీలో



## 10 రోజులే!

- మంత్రి అజారుద్దీన్ పై వేలాడుతున్న కత్తి
- ఎమ్మెల్సీగా గవర్నర్ ఫైనల్ చేయకుంటే రాజీనామా అనివార్యం
- సీఎం రేవంత్ చివరి ప్రయత్నం

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:**
అజారుద్దీన్ రాజీనామా చేయాల్సిందేనా? మంత్రి పదవి ఆరు నెలల ముచ్చటేనా? ఎట్టి పరిస్థితుల్లో



జగిత్యాల ప్రజా ఆశీర్వాద సభలో మాజీ సీఎం కేసీఆర్ కాంగ్రెస్ సర్కార్ పై నిప్పులు చెరిగారు. సీఎం రేవంత్ టార్గెట్ గా చెలరేగిపోయారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. ఈ ప్రభుత్వంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. రాష్ట్రంలో మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ సర్కారే అని కేసీఆర్ జోస్యం చెప్పారు.

## మళ్లీ వచ్చేది మేమే

## హైడ్రాను ఎత్తేసి చెరువులో పడేస్తా

### మొదటి సంతకం దానిపైనే చేస్తా

- పొద్దున లేస్తే నన్ను చావమంటారా?
- నువ్వు ఎన్ని జన్మలెత్తినా నేను చావను
- తెలంగాణ పునర్నిర్మాణం చేసేదాకా ఉంటా
- జీవన్ రెడ్డి గుండె ధైర్యం ఉన్న నాయకుడు
- బీఆర్ఎస్ కు ప్రధాన కార్యదర్శిని చేస్తున్నా
- జగిత్యాల సభలో మాజీ సీఎం కేసీఆర్

పొద్దున లేస్తే కేసీఆర్ చావాలని మాట్లాడుతున్నారు. నేను సచ్చేది లేదు. ఓట్లు వేసేటప్పుడు చిలక్కి చెప్పినట్లు చెప్పా. నా మాట కొంతమంది విన్నారు, కొంతమంది వినలేదు. నేను ఇక్కడ సభ పెడితే, కాంగ్రెస్ పార్టీ వాళ్ళు మేడిగడ్డలో సభ పెట్టారు. ఒకే దఫా వేయాల్సిన రైతుబంధు నెలకొకసారి వేస్తున్నారు. డబ్బులు లేక చిప్ప పట్టుకొని అడుక్కుంటున్నారు.

**క్రైమ్ మిర్రర్, హైదరాబాద్**

## ప్రతిపక్ష హోదా దక్కనివ్వను

- ఫాంహౌస్ లో పడుకునే పాపాల భైరవుడు మళ్లీ ఎందుకు?
- జీవన్ రెడ్డి కాంగ్రెస్ కార్యకర్తల గుండెలపై తన్నాడు
- వైఎస్సార్, డి.శ్రీనివాస్ లాగే నేను, మహేశ్ కుమార్ గౌడ్
- వచ్చే ఎన్నికల్లో మళ్లీ కాంగ్రెస్ కు అధికారం ఖాయం

**క్రైమ్ మిర్రర్, హైదరాబాద్**



'2023 ఎన్నికల్లో ఓడించా. 2024 పార్లమెంట్ ఎన్నికల్లో జీరోను చేశాం. పంచాయతీ ఎన్నికల్లో ఓడించాం.మున్సిపల్ ఎన్నికల్లో పాతరేశాం.జూబ్లీహిల్స్, కంటోన్మెంట్ ఎన్నికల్లో ఘోరీ కట్టాం. వచ్చే ఎన్నికల్లో కనీసం కేసీఆర్‌కు ప్రతిపక్ష హోదా కూడా లేకుండా చేస్తాం" అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

తెలంగాణ రాష్ట్రంలో ప్రజాపాలన పోవాలి...పాపాల భైరవుడు రావాలి అని ఒక పెద్దమనిషి అంటున్నారని ఫామ్‌హౌస్‌లో పడుకునే పాపాల భైరవుడు మళ్లీ ఎందుకు రావాలి? అని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. 40 ఏళ్లపాటు కాంగ్రెస్ పార్టీ జీవన్ రెడ్డి కుటుంబానికి పదవులు కట్టబెట్టింది అని అయితే ఏడాదిపాటు పదవి లేకపోతే జీవన్ రెడ్డి కార్యకర్తల గుండెల మీద తన్ని శత్రువు పంచన చేరారు అని తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.



పార్టీ ప్రధాన కార్యదర్శిగా

## జీవన్ రెడ్డి

జగిత్యాల సభ వేదికగా కెసిఆర్ ప్రకటన

అన్నదమ్ముల్లా కలిసి పనిచేస్తామని వెల్లడి

2లో

## జమ్ముకాశ్మీర్‌లో ఘోర ప్రమాదం

బస్సు బోల్తాపడి 15మంది మృతి



### విజయ్ విడాకుల కేసు..
### ఆరోజు ఇద్దరూ హాజరుకావాలి: కోర్టు ఆదేశం

కేసు జూన్ 15కు వాయిదా వేసిన కోర్టు

- భరణంపై కోర్టు బయట బేరసారాలు
- ఎన్నికల అఫిడవిట్ ఆధారంగా భరణం డిమాండ్
- 35 కోట్లు మాత్రమే ఇస్తానన్న విజయ్

- మిగతా 4వ పేజీలో

### ప్రారంభానికి ఒకరోజు ముందు

రాజస్థాన్ రిఫైనరీలో భారీ అగ్నిప్రమాదం

నేటి ప్రధాని పర్యటనపై అనుమానం

- మిగతా 2వ పేజీలో

# పది రోజులే!

రాజీనామా చేయాల్సిందేనా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. సరిగ్గా ఆరు నెలల కిందట మంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు అజారుద్దీన్. కానీ ఆయన చట్టసభల్లో సభ్యుడు కాదు. ఎమ్మెల్సీగా నామినేట్ చేయాలన్న రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదన గవర్నర్ వద్ద పెండింగ్ లో ఉంది. గడువు చూస్తే పది రోజులు మాత్రమే ఉంది. గవర్నర్ భవన్ నుంచి ఉలుకు పలుకు లేదు. దీంతో అజారుద్దీన్ మంత్రి పదవికి రాజీనామా అనివార్య పరిస్థితి అని ప్రచారం నడుస్తోంది.

**జూబ్లీహిల్స్ బై పోల్స్ లో..**

జూబ్లీహిల్స్ బై పోల్ సమయంలో అజారుద్దీన్ కు పిలుపు వచ్చింది కాంగ్రెస్ హై కమాండ్ నుంచి. ముస్లిం ఓట్ల కోసం అజారుద్దీన్ ను ఏకంగా క్యాబినెట్లోకి తీసుకున్నారు సీఎం రేవంత్ రెడ్డి. ఎమ్మెల్సీగా ప్రమోట్ చేసి మంత్రివర్గంలో కొనసాగిస్తామని భావించారు. అందుకు తగ్గట్టుగానే గవర్నర్ వద్దకు ఎమ్మెల్సీ నియామక ఫైల్ పంపించారు.కానీ ఆమోదించలేదు గవర్నర్. నవంబర్ 31న మంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు అజారుద్దీన్. ఏప్రిల్ 30తో ఆరు నెలల గడువు ముగుస్తుంది. ఈ పది రోజుల్లోగా ఎమ్మెల్సీగా అజారుద్దీన్ పేరు వస్తే పర్వాలేదు. లేకుంటే మాత్రం మంత్రి పదవికి రాజీనామా చేయాల్సిందే.

**గవర్నర్ ను కలిసిన రేవంత్**

మరోవైపు అజారుద్దీన్ కోసం రంగంలోకి దిగారు రేవంత్ రెడ్డి. నిన్ననే ఆయన గవర్నర్ ను కలిశారు. ఎమ్మెల్సీ పదవులను భర్తీ చేయాలని కోరారు. అజారుద్దీన్ ఎమ్మెల్సీ పదవిని ఖరారు చేయాలని గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ను కోరారు. అయితే ఇటీవల మహిళా బిల్లు పార్లమెంటులో ఆమోదానికి నోచుకోలేదు. దానిని అవమానంగా భావిస్తోంది కేంద్రం. ముఖ్యంగా ఈ విషయంలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పై ఆగ్రహంగా ఉంది. ఈ తరుణంలో రేవంత్ రెడ్డి ఇబ్బంది పెట్టాలనుకుంటే మాత్రం ఎమ్మెల్సీ ఫైల్ ముందుకు కదిలే ఛాన్స్ కనిపించడం లేదు. అదే జరిగితే అజారుద్దీన్ మంత్రి పదవి పోవడం ఖాయం. చూడాలి మరి ఏం జరుగుతుందో..

# అక్కడా ఉంటా.. ఇక్కడా ఉంటా

ప్రాధాన్యం పెరిగింది. ఇలాంటి మయంలో ఆయన ఎన్డీఏ నేతల విందు భేటీకి హాజరై తనదైన రాజకీయాన్ని ఆవిష్కరించారనే చర్చ జరుగుతోంది. నిజానికి ప్రస్తుత జాతీయ రాజకీయ పరిణామాలను గమనిస్తే అధికార ఎన్డీఏ కూటమి, విపక్ష ఇండియా కూటమికి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితులు ఉన్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో కాంగ్రెస్ ముఖ్యమంత్రి అయిన రేవంత్ రెడ్డి ఢిల్లీలో ఎన్డీఏ కూటమి నేతలు నిర్వహించిన బ్రేక్ ఫాస్ట్ భేటీకి హాజరుకావడం తీవ్ర చర్చనీయాంశంగా మారిందని అంటున్నారు. మహిళా బిల్లు ఓడిపోయిన కారణంగా అటు బీజేపీ పెద్దలు, ఇటు కాంగ్రెస్ నేతలు తదుపరి వ్యూహంపై సమాలోచనలు చేస్తున్న సమయంలో కాంగ్రెస్ ముఖ్యమంత్రి ఎన్డీఏ ఎంపీలు, ఇతర నేతలతో సరదాగా గడపడమే హాట్ టాపిక్ అవుతోంది.

**అరుదైన దృశ్యం ఆవిష్కరణ..**

పార్లమెంటు ప్రత్యేక సమావేశాల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండు రోజులుగా ఢిల్లీలోనే ఉన్నారు. శుక్రవారం మహిళా బిల్లుపై ఓటింగ్ నిర్వహించిన



కారణంగా ఆయన దేశ రాజధానిలోనే ఉండి విపక్షాన్ని సంఘటితం చేయడంపైనే దృష్టి పెట్టారు. ఇక కేంద్ర ప్రభుత్వాన్ని ఓడించి తమ మాట నెగ్గించుకున్నామని సంబరాలు చేసుకున్నారు. ఈ పరిస్థితుల్లో ఆయన శనివారం ఉదయం ఏపీకి చెందిన కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ ఇంటికి వెళ్లడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఢిల్లీలో ఉన్న తెలుగు రాష్ట్రాల ఎంపీలకు కేంద్ర మంత్రి విందు ఏర్పాటు చేయగా, ఈ కార్యక్రమానికి మంత్రులు రామ్మోహననాయుడు, కుమారస్వామి హాజరయ్యారు. అదేవిధంగా ఏపీకి చెందిన పలువురు టీడీపీ సీనియర్లు కూడా వెళ్లారు. దీంతో సీఎం రేవంత్ రెడ్డి కూడా వారిని కలిసేందుకు మంత్రి శ్రీనివాసవర్మ నివాసానికి వెళ్లారని అంటున్నారు. ఈ కార్యక్రమానికి తెలంగాణకు చెందిన బీజేపీ నేత లక్ష్మణ్ కూడా హాజరయ్యారు. అంతా కలిసి సరదాగా మాట్లాడుకున్నారు. రాజకీయానికి అతీతంగా జరిగిన ఈ కార్యక్రమానికి చెందిన ఫొటోలు వైరల్ అవుతున్నాయి. విభిన్న రాజకీయ వేదికల్లో ఉన్న ముఖ్య నేతలు ఒక చోట కలుసుకోవడం, సరదాగా నవ్వుతో మాట్లాడుకోవడం అరుదైన సంఘటనగా వ్యాఖ్యానిస్తున్నారు. సీఎం రేవంత్ ప్రత్యేక ఆకర్షణగా నిలవడమే కాకుండా జాతీయ స్థాయిలో ఆయన ప్రాధాన్యం పెరగడంతో ఈ కార్యక్రమం కూడా అందరి దృష్టిని ఆకర్షించిందని చెబుతున్నారు.

# ప్రతిపక్ష హోదా దక్కనివ్వను

(మొదటి పేజీ తరువాయి)

గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి, నాటి పీసీసీ చీఫ్ డీ శ్రీనివాస్ నేతృత్వంలో కాంగ్రెస్ ఎలా అయితే అధికారంలోకి వచ్చిందో రాబోయే రోజుల్లో తాను, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయం అని చెప్పుకొచ్చారు. 2034 ఎన్నికల వరకు కాంగ్రెస్ అధికారంలో ఉండం ఖాయమని... ఇక బీఆర్ఎస్ సర్ధుకోవాల్సిందే అని సీఎం రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు.

**రైతు భరోసా నిధులు విడుదల**

అంతకుముందు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండం నస్తూర్‌పల్లిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి బీఆర్ఎస్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రెండో విడత రైతు భరోసా నిధులను విడుదల చేసిన సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగించారు. రైతులకు వ్యవసాయ పెట్టుబడి సాయంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి 40 లక్షల రైతు ఖాతాల్లోకి రైతు భరోసా నిధులను విడుదల చేశారు. ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా నస్తూర్‌పల్లి గ్రామంలో నిర్వహించిన రైతు ఉత్సవాల్లో పాల్గొన్నారు. తొలుత గ్రామంలో రైతులతో కలిసి రైతు ఉత్సవ ర్యాలీలో



పాల్గొన్నారు. అనంతరం జరిగిన బహిరంగ సభ వేదికగా కంప్యూటర్‌పై బటన్ నొక్కి రైతు భరోసా నిధులను విడుదల చేశారు. ఈరోజు రూ. 2,200 కోట్ల నిధులను విడుదల చేయగా, ఇప్పటివరకు రైతు భరోసా కింద రూ. 5,700 కోట్లు విడుదల చేసినట్టు చెప్పారు. వచ్చే నెలలో మరో రూ.3,300 కోట్లు విడుదల చేస్తామని తెలిపారు. కాళేశ్వరంతో ప్రయోజనం పొందిన కేసీఆర్..కాళేశ్వరం ప్రాజెక్ట్ లో కేసీఆర్ రాజకీయ ప్రయోజనం పొందారని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ పై ఆనాటి గవర్నర్ తోనూ అబద్దాలు చెప్పించారని వ్యాఖ్యానించారు. ప్రాజెక్ట్ రీడిజైన్ పేరుతో అవినీటికి పాల్పడ్డారని ఆరోపణలు చేశారు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్ట్ పేరును కుట్రపూరితంగా మార్చారని మండిపడ్డారు. "ప్రాణహిత చేవెళ్లకు రూ.11,700 కోట్లు ఖర్చు పెట్టారు. ప్రాణహిత చేవెళ్లతో కేసీఆర్ కు లాభం లేదని రీడిజైన్ పేరుతో ప్రాజెక్ట్ ను మార్చారు. ప్రాజెక్ట్ పేరు, ప్లేస్, అంచనా వ్యయాన్ని మార్చారు. తుమ్మిడిహెట్టి దగ్గర కట్టాల్సిన ప్రాజెక్ట్ ను అన్నారం, సుందిళ్లకు మార్చారు. కాళేశ్వర ప్రాజెక్ట్ అద్భుతమైనదని ప్రచారం చేశారు" అని రేవంత్ ధ్వజమెత్తారు.భూపాలపల్లి జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటించారు. మేడిగడ్డ బ్యారేజీని సీఎం రేవంత్, మంత్రులు పరిశీలించారు. కుంగిన బ్యారేజ్ పిల్లర్లను, మేడిగడ్డ బ్యారేజ్ పునరుద్ధరణ పనులను పరిశీలించారు. డ్రోన్ బేస్డ్ జీపీఆర్ టెస్ట్ పై అధికారులు సీఎం రేవంత్ కు వివరించారు. ఇరిగేషన్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. సాంకేతిక నిపుణులు, మూడు నిర్మాణ సంస్థలతో చర్చించినట్లు రేవంత్ తెలిపారు."మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో లోపాలపై ఎలా ముందుకెళ్లాలో స్పష్టత వచ్చింది. సమస్యను అర్థం చేసుకోవడమే సగం పరిష్కారం. సమస్యను పూర్తిగా అర్థం చేసుకున్నాకే పనులు మొదలు పెట్టాలి. సేకరించిన శాంపిల్స్ రిజల్ట్ కు అనుగుణంగా పనులు చేపట్టాలి. చీఖాూ మార్గదర్శకాలకు అనుగుణంగా ముందుకెళ్లాలి. ప్రతీ పనిలో చీఖాూ అప్రూవల్ తీసుకుని పని చేయాలి" అని రేవంత్ అన్నారు

# మళ్లీ వచ్చేది మేమే



కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక చిల్లర మాటలే తప్ప, ఒక్కటంటే ఒక కార్యాచరణ లేదు. యూరియా బస్తా కోసం యాప్ లు పట్టుకొని తిరుగుతున్నారు. యాప్ లు పట్టుకొని తిరిగితే కాళ్ళకి వాపులు వస్తున్నాయి. బీఆర్ఎస్ హయంలో ఆటో అతనికి ఫోన్ చేస్తే ఎన్ని అంటే అన్ని యూరియా బస్తాలు తెచ్చి ఇంట్లో వేస్తుండే. కేసీఆర్ ఉన్నప్పుడు రియల్ ఎస్టేట్ అద్భుతంగా ఉండేది. ఈరోజు భూమి అమ్మేవాడు ఉన్నాడు కానీ కొనేవాడే దిక్కులేదు.మంచి నీళ్ల కోసం గోస పడే పరిస్థితి వచ్చింది. మక్కలు కొనే పరిస్థితి లేదు. పంట వేసిన దగ్గర నుంచి కొనేవరకు బీఆర్ఎస్ రైతులకు అండగా నిలబడింది. చేనేత కార్మికులు అవస్థ పడుతున్నారు. బీఆర్ఎస్ హయంలో ఉద్యోగులకు ఇవ్వాల్సిన పీఆర్సీ ఇచ్చాము. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రిటైర్డ్ ఉద్యోగులకు ఇవ్వాల్సిన బకాయిలు ఇవ్వలేకపోతున్నారు.

**జీవన్ రెడ్డి గుండు ధైర్యం ఉన్నోడు..**

సీనియర్ నేత జీవన్ రెడ్డిపై ప్రశంసల వర్షం కురిపించారు కేసీఆర్. జీవన్ రెడ్డి గుండె ధైర్యం ఉన్నోడని అన్నారు. జీవన్ రెడ్డి గురించి ఎక్కువ చెబితే మాకు మేము డబ్బా కొట్టుకున్నట్లు ఉంటుందన్నారు. జీవన్ రెడ్డి, తాను మంచి స్నేహితులం అని, పార్టీలు వేరైనా కలిసి పనిచేశామని కేసీఆర్ గుర్తు చేశారు. జగిత్యాల ప్రజల దీవెనతో జీవన్ రెడ్డి ఆరు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచారని తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాల్లో జీవన్ రెడ్డికి అనేక మంది అభిమానులు ఉన్నారని అన్నారు. జగిత్యాల అభివృద్ధి కోసం నిరంతరం జీవన్ రెడ్డి పాటుపడ్డారని చెప్పారు. జీవన్ రెడ్డి బీఆర్ఎస్ లో చేరితే బీఆర్ఎస్ పార్టీకి లాభం చేకూరుతుందని సర్వేలు చెప్పాయని కేసీఆర్ తెలిపారు. ఆయనకు పదవులు కొత్తేమీ కాదు. జీవన్ రెడ్డిని పార్టీ ప్రధాన కార్యదర్శిగా ప్రకటిస్తున్నా. వంద శాతం బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాబోతుంది. రాగానే మంచి పదవిలో ఉండి తెలంగాణకు సేవ చేసే అవకాశం జీవన్ రెడ్డికి కల్పిస్తాను. జగిత్యాల యుద్ధం జగిత్యాల ప్రజల వంతు అయితే, తెలంగాణ యుద్ధం కేసీఆర్ వంతు.

**కాంగ్రెస్ వి అన్నీ కాకి లెక్కలే..**

కాంగ్రెస్ కాకి మాటలే చెప్పింది తప్ప ఒక్కరికి కూడా మంచి చెయ్యలేకపోతోంది. బీఆర్ఎస్ హయంలో గ్రామ పంచాయతీలకు ట్రాక్టర్లు ఇచ్చుకున్నాము. పల్లె ప్రకృతి పెడితే కనీసం చెట్లకు నీళ్ళు పోసే పరిస్థితి లేదు. మున్సిపాలిటీలు మురికి కూపాలుగా అయిపోయాయి. అందుకే జీవన్ రెడ్డి లాంటి సీనియర్ నేత నోటి నుంచి కాంగ్రెస్ పోవాలి, బీఆర్ఎస్ రావాలి అనే మాట వచ్చింది. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక మొదటి సంతకంతోనే హైడ్రా తీసి అవతల పడేస్తాం. మూసీ సుందరీకరణ పేరుతో పేదల ఇళ్లు కూల్చుతామని అంటున్నారు. మూసీ సుందరీకరణ రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసమే. ఏ రంగంలో చూసినా ఒక రకమైన దోపిడీ, గుండాగిరే చేస్తున్నారు. కరెంట్ మోటార్లకు మీటర్ పెట్టమని ఆనాడు మోదీ నా మెడపై కత్తి పెట్టారు. రైతుల కోసం మీటర్ పెట్టనియ్యకుండా అడ్డుకున్నా. మీటర్ పెడితే కేంద్రం ఇచ్చే డబ్బుల కోసం ఈ ప్రభుత్వం సంతకం పెట్టింది. యాదవులకు గొర్రె పిల్లలు, ముదిరాజ్ లకు చేప పిల్లలు ఇవ్వడం లేదు. బీఆర్ఎస్ హయంలో బీడీ కార్మికులకు పింఛన్లు ఇచ్చాము.

# జమ్ముకాశ్మీర్‌లో ఘోర ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

శ్రీనగర్,ఏప్రిల్20: జమ్మూ కాశ్మీర్ కాగోర్ట్ సమీపంలోని రామ్‌నగర్- ఉదంపూర్ జాతీయ రహదారిపై బస్సు బోల్తా పడింది. ఈ ప్రమాదంలో 15 మంది ప్రయాణికులు మరణించారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు వెంటనే స్పందించి క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్య చికిత్స కోసం వారిని ఉదంపూర్ మెడికల్ కాలేజీ ఆసుపత్రికి తరలించారు. వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు వెల్లడించారు. ఈ ప్రమాద ఘటనపై సమాచారం అందుకోగానే జిల్లా ఉన్నతాధికారులు సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. అతివేగం కారణంగా బస్సు డ్రైవర్ నియంత్రణ కోల్పోవడమే ఈ ప్రమాదానికి ప్రధాన కారణమని ప్రత్యక్ష సాక్ష్యులు వెల్లడించారు. సోమవారం రామ్‌నగర్ నుంచి ఉదంపూర్ వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాద ఘటనపై ఉదంపూర్ జిల్లా ఉన్నతాధికారులతో స్థానిక ఎంపీ, కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ స్వయంగా ఫోన్ చేసి మాట్లాడారు. ఈ ప్రమాదంపై ఆయన ఆరా తీశారు. క్షతగాత్రులను మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. తీవ్రంగా గాయపడిన వారికి అత్యవసర వైద్య సహాయం కోసం ఎయిర్ అంబులెన్స్ ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. మరోవైపు జమ్మూ కాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఈ ప్రమాద ఘటనపై తీవ్ర దిగ్భ్రాం÷-రతి వ్యక్తం చేశారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. బాధితులకు సాధ్యమైన మేరకు అన్ని సహాయ సహకారాలు అందించాలని జిల్లా ఉన్నతాధికారులను ఆదేశించినట్లు వెల్లడించారు. ఈ మేరకు తన ఎక్స్ ఖాతా ద్వారా జమ్మూ కాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా స్పందించారు.

# ప్రారంభానికి ఒకరోజు ముందు

(మొదటి పేజీ తరువాయి)

**జైపూర్, ప్రభాత సూర్య :** రాజస్థాన్, బలోత్రా జిల్లాలోని పచ్‌పద్ర రిఫైనరీలో సోమవారం భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. మంగళవారం భారత ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా ఈ రిఫైనరీ ప్రారంభం కావాల్సి ఉంది. ఇలాంటి సమయంలో ఇందులో అగ్నిప్రమాదం జరిగింది. గాల్లో వందల అడుగుల ఎత్తు వరకు నల్లటి పొగ కమ్ముకుంది. పెద్ద సంఖ్యలో ఫైర్ ఇంజిన్లు చేరుకున్నాయి. మంటలను ఆర్పటం కోసం తీవ్రంగా శ్రమిస్తున్నాయి. అగ్ని ప్రమాదం జరగడానికి గల కారణాలు తెలియ రాలేదు. అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షిస్తున్నారు. పచ్‌పద్ర రిఫైనరీకి 2013 సెప్టెంబర్ 22వ తేదీన కాంగ్రెస్ నాయకురాలు సోనియా గాంధీ శంకుస్థాపన చేశారు. ఆ సమయంలో అశోక్ గెహ్లాట్ రాజస్థాన్ ముఖ్యమంత్రిగా ఉన్నారు. 37,230 కోట్ల రూపాయల వ్యయంతో ర్గి÷నైరీ పనులు మొదలయ్యాయి. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రధాని నరేంద్ర మోదీ 2018 జనవరి 16వ తేదీన ప్రాజెక్ట్ పనులను మరోసారి ప్రారంభించారు. హిందూస్థాన్ పెట్రోలియం కార్పోరేషన్ లిమిటెడ్, రాజస్థాన్ ప్రభుత్వం సంయుక్తంగా ఈ ప్రాజెక్ట్‌ను చేపట్టాయి. భారతదేశంలో మొదటి గ్రీన్‌ఫీల్డ్ ఇంటిగ్రేటెడ్ ర్గి÷నైరీ కమ్ పెట్రోకెమికల్ కాంప్లెక్స్ ఇదే కావటం విశేషం.

# పార్టీ ప్రధాన కార్యదర్శిగా జీవన్ రెడ్డి

జగిత్యాల,ఏప్రిల్20(ఆర్ఎన్ఎ): జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరారంటేనే ఊపు వస్తుందని పార్టీ అధినేత కేసీఆర్ అన్నారు. జీవన్ రెడ్డి జగిత్యాల జిల్లా మాత్రమే కాదు.. పాత కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్ పరిసర జిల్లాల బాధ్యతలు చూడాలని కోరారు. జగిత్యాల జిల్లాలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభ వేదికపై జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరారు. ఆయనకు కేసీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ.. జీవన్ రెడ్డిని పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమిస్తున్నాని ప్రకటించారు. ఆరు నూరైనా.. నూటికి నూటి శాతం మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందని పార్టీ అధినేత కేసీఆర్ ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక కూడా జీవన్ రెడ్డి అనేక పదవులు, సేవలు అందిస్తారని తెలిపారు. ఇది కేసీఆర్ మాట అని స్పష్టం చేశారు. 45 ఏండ్ల నుంచి మేం స్నేహితులం. భిన్న రాజకీయ సిద్ధాంతాల కారణంగా విడివిడిగా పనిచేశామని తెలిపారు. కానీ తమ స్నేహంలో లేదని పేర్కొన్నారు. బాధలు, సుఖాలు, అభిప్రాయలను పంచుకునేవాళ్లమని పేర్కొన్నారు. జీవన్ రెడ్డికి ఉండే నిబద్ధత, ప్రజా జీవితంలో పనిచేసిన పద్ధతి ఎందరికో ఆదర్శమని కొనియాడారు. ఆయన ఒక్క జగిత్యాలలోనే కాదు.. పాత కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా, పొరుగున ఉన్న అనేక జిల్లాల్లో ఆయనకు అభిమానులు ఉన్నారని తెలిపారు. ఎమ్మెల్యేగా ఉన్నా.. మంత్రిగా ఉన్నా.. ప్రతిపక్షంలో ఉన్నా.. జగిత్యాల అభివృద్ధిని ఏమాత్రం విస్మరించలేదని పేర్కొన్నారు. తాను ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కరీంనగర్‌లో సభ పెడితే అక్కడికి ప్రజాప్రతినిధిగా జీవన్ రెడ్డి వచ్చారని తెలిపారు. అప్పుడు బోర్నపల్లి దగ్గర గోదావరిపై బ్రిడ్జి కావాలని అడిగారని గుర్తుచేశారు. అక్కడి నుంచే ఆదేశాలిచ్చి, 70 కోట్లు మంజూరు చేసి బ్రిడ్జి కట్టించానని తెలిపారు. తన నియోజకవర్గం పట్ల జీవన్ రెడ్డికి ఉన్న ప్రేమ అద్భుతమని కొనియాడారు. అందుకే జీవన్ రెడ్డికి మంచి పేరు ఉందని అన్నారు. జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరితే ఎలా ఉంటుందని పలువురు సర్వేలు చేసి చెప్పారని కేసీఆర్ తెలిపారు. జగిత్యాలతో పాటు చొప్పదండి, ధర్మపురి, కోరుట్ల, మెట్‌పల్లి, ఇలా చాలా నియోజకవర్గాల్లో ప్రభావం ఉంటుందని ఆ సర్వేల్లో తేలిందని పేర్కొన్నారు. అది జీవన్ రెడ్డి విశిష్టత అని వివరించారు. జీవన్ రెడ్డి తన రాజకీయ ప్రస్థానాన్ని ఒక సమితి ప్రెసిడెంట్‌గా ప్రారంభించి, ప్రజా సమస్యలపై పోరాడారని తెలిపారు. నిఖార్సైన ప్రజా కార్యకర్తగా నిరూపించుకుని అంచెలంచెలుగా ఎదిగి, అనేక పదవులు చూశారని పేర్కొన్నారు. జీవన్ రెడ్డికి పదవులు కొత్త కాదు.. ఎమ్మెల్యేగా గెలవడం, మంత్రి పదవి అలంకరించడం అనేక రంగాల్లో పనిచేశారని గుర్తుచేశారు. జీవన్ రెడ్డిని మొన్న కలిసినప్పుడు.. కుటుంబంలో అన్నదమ్ముల్లా కలిసి పనిచేద్దామని చెప్పానని తెలిపారు. జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరారంటేనే ఒక ఊపు వస్తుందని కేసీఆర్ తెలిపారు. జగిత్యాల జిల్లా మాత్రమే కాదు.. పాత కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్ పరిసర జిల్లాల బాధ్యతలు చూడాలని కోరారు.




# చిన్న చిన్న ఆలోచనలే పెద్ద ఆవిష్కరణలకు దారి...

# స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ

### ఏప్రిల్ 25న ఖమ్మం ఐటీ హబ్‌లో ఇన్నోవేషన్ పంచాయత్ కార్యక్రమం

### ఇన్నోవేషన్ పంచాయత్ పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** చిన్న చిన్న ఆలోచనలే పెద్ద ఆవిష్కరణలకు దారి చూపిస్తాయని అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ తెలిపారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి తో కలిసి సంబంధిత అధికారులతో ఇన్నోవేషన్ పంచాయత్ పై సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ మాట్లాడుతూ తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 25 శనివారం రోజున ఉదయం10 గంటలకు ఖమ్మం ఐటీ హబ్‌లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల ఆవిష్కర్తలు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు వ్యవస్థాపకులను ప్రోత్సహించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. రోజువారీ సమస్యలకు పరిష్కారాలు చూపే ఆవిష్కరణలు లేదా కొత్త ఆలోచనలు ఉన్నవారు తదుపరి దశకు తీసుకెళ్లేందుకు మార్గదర్శకత్వం అందిస్తారని చెప్పారు. ఆవిష్కర్తలు వారికి అవసరమైన సహాయం మధ్య ఉన్న భౌగోళిక దూరాన్ని తగ్గించే ప్రత్యేక వేదికగా ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని తెలిపారు. రాష్ట్ర రాజధాని వెలుపల ఉన్న ఆవిష్కర్తలకు కూడా సమానంగా వనరులు అందేలా ఈ కార్యక్రమాన్ని రూపొందించినట్లు చెప్పారు. ఈ ప్రోగ్రామ్ లో పాల్గొనేవారు నిపుణులతో నేరుగా చర్చించి తమ ఆలోచనలు ఆవిష్కరణలు లేదా వ్యాపార ప్రయాణానికి సంబంధించిన సందేహాలకు వ్యక్తిగత మార్గదర్శకత్వం పొందవచ్చని తెలిపారు. వ్యాపారం లేదా సాంకేతిక సవాళ్లకు తక్షణ పరిష్కారాలపై మార్గనిర్దేశం లభిస్తుందని చెప్పారు. ఆలోచన ధ్రువీకరణ (Idea Validation), నమూనా అభివృద్ధి (Prototype Development), వ్యాపార విస్తరణ (Scaling) వంటి అంశాలపై నిపుణుల సలహాలు అందుతాయని తెలిపారు. అలాగే ప్రభుత్వ పథకాలు ఇంక్యుబేషన్ సహాయం పొందేందుకు అవసరమైన కనెక్షన్‌లు ఈ వేదిక ద్వారా సులభతరం అవుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి అన్ని శాఖలు సహకరించాలని ప్రతి జిల్లా అధికారి మండల స్పెషల్ అధికారి ఈ కార్యక్రమంపై విస్తృత అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఏప్రిల్ 25న ఖమ్మం ఐటీ హబ్‌లో జరిగే ఈ ఇన్నోవేషన్ పంచాయత్ కార్యక్రమంలో అనేక మంది మెంటర్లు పాల్గొని ఉత్పత్తులను పూర్తి చేయడం ఉత్పత్తి పెంపు మార్కెట్ చేరుకునే విధానాలపై మార్గనిర్దేశం చేస్తారని తెలిపారు. ఇన్నోవేషన్ అంటే కేవలం పెద్ద పెద్ద సాంకేతిక పరిజ్ఞానం మాత్రమే కాదని చిన్న చిన్న మార్పులు కూడా ఆవిష్కరణలే అవుతాయని చెప్పారు. కొత్త ఆలోచనలు ఉన్న ప్రతి ఒక్కరికీ ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని అవసరమైన వారికి ఈ సమాచారాన్ని చేరవేయాలని అధికారులకు సూచించారు ఆసక్తితో పనిచేస్తే మంచి ఫలితాలు సాధించవచ్చని తెలిపారు సమాజంలో అనేక సమస్యలు ఉన్నాయని వాటికి పరిష్కారం కనుగొనేందుకు ఇన్నోవేషన్ కీలకమని పేర్కొన్నారు. అనంతరం అదనపు కలెక్టర్లు జిల్లా అధికారులతో కలిసి ఇన్నోవేషన్ పంచాయత్ గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ పద్మశ్రీ, జిల్లా అధికారులు తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ ప్రతినిధులు అనూష ఫర్హీన్ ఖమ్మం ఇన్నోవేటర్ వి. శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# అగ్నిమాపక సిబ్బంది సేవలు అభినందనీయం

### ఫైర్ స్టేషన్‌కు నూతన వాహనం అందిస్తాం... ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి





**కోదాడ ఏప్రిల్ 20 ( క్రైమ్ మిర్రర్ ):** కోదాడ: విపత్తుల సమయంలో అగ్నిమాపక సిబ్బంది చేస్తున్న సేవలు అభినందనీయమని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని బాలాజీ నగర్ అగ్నిమాపక కార్యాలయంలో గత వారం రోజులుగా నిర్వహిస్తున్న వారోత్సవాలు ముగింపు సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రాణ, ఆస్తి నష్టాలను నివారించడంలో అగ్నిమాపక సిబ్బంది సేవలు అభినందనీయమన్నారు. కోదాడ ఫైర్ స్టేషన్‌కు త్వరలోనే సరికొత్త ఫైర్ ఇంజిన్ వాహనాన్ని మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే సిబ్బంది, బాలాజీ నగర్ ప్రజల కోసం కార్యాలయ ఆవరణలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, క్విజ్ పోటీలలో విజేతలకు బహుమతులను అందజేశారు. అనంతరం కార్యాలయ ఆవరణలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ, వైస్ చైర్మన్ మల్లీశ్వరి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, జిల్లా ఫైర్ ఆఫీసర్ వై కృష్ణారెడ్డి, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ డాక్టర్ బాబు, స్థానిక కౌన్సిలర్ రామిశెట్టి ఉదయశ్రీ హరిప్రసాద్, చైతన్య నాయక్ మున్సిపల్ కమిషనర్ రమాదేవి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## తమ్మరలో ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు.

**కోదాడ ఏప్రిల్ 20 ( క్రైమ్ మిర్రర్):** కోదాడ: స్థానిక తమ్మర బండ పాలెం లో తెలుగుదేశం పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినాన్ని పురస్కరించుకుని సోమవారం తెలుగుదేశం పార్టీ కమిటీ మరియు పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ముందుగా తమ్మర లోనే ఎన్టీఆర్ విగ్రహం దగ్గర టపాసులు కాల్చి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ నాయకులు భారీ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు తెలుగుదేశం సీనియర్ నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి, ఐటీ రంగానికి చంద్రబాబు చేసిన సేవలను కొనియాడారు. ఆయన నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షిస్తూ పేదలకు అల్పాహారాన్ని పంపిణీ చేశారు.



చంద్రబాబు నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు



## 14 సంవత్సరాల పిల్లలకు హెచ్ పి వి వ్యాక్సినేషన్ వేయించాలి

### ఆరోగ్యంవంతమైన తెలంగాణగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి: సర్పంచి మందుల నాగయ్య

**కోదాడ, ఏప్రిల్ 20 ( క్రైమ్ మిర్రర్):** కోదాడ : 14 సంవత్సరాల నిండిన బాలికలకు హ్యూమన్ ప్యాపిలోమా వైరస్ వ్యాక్సిన్ వేయించి ఆరోగ్యవంతమైన తెలంగాణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సర్పంచి మందుల నాగయ్య అన్నారు. మండల పరిధిలోనే గుడిబండ గ్రామంలో గల గ్రామపంచాయతీ ఆవరణంలో హెచ్ పి వి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచి మందుల నాగయ్య ముఖ్య అతిథిగా పాల్గొని వ్యాక్సినేషన్ ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హెచ్ పి వి వ్యాక్సిన్ ప్రభుత్వము ఉచితంగా ఇవ్వడం జరుగుతుంది కావున 14 సంవత్సరాల లోపు ఆడపిల్లలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. వ్యాక్సిన్ చేయడం వల్ల ముందు జాగ్రత్తగా గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ ను నివారించవచ్చని తెలిపారు. ఈ వ్యాక్సిన్ విలువైనది కావున ప్రజలు సద్వినియోగం చేసుకోని ఆరోగ్యవంతమైన గ్రామంగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్ఎల్ హెచ్ పి డా, నాగూర్ బి, సూపర్వైజర్ సిద్ధమ్మ, ఏఎన్ఎం చంద్రకళ, హెల్త్ అసిస్టెంట్ విజయ్, సెక్రటరీ అవినాష్ రెడ్డి, జిపిఓ ఈశ్వర్, వెంకయ్య, గురునాథం, సూరయ్య, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ పివి వ్యాక్సిన్ ను సద్వినియోగం చేసుకోవాలి: సర్పంచి పాలకి సురేష్



**కోదాడ, ఏప్రిల్ 20 ( క్రైమ్ మిర్రర్ ):** హెచ్ పివీ వ్యాక్సిన్ ను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచి పాలకి సురేష్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని దోరకుంట గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు హెల్త్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో సోమవారం హెచ్ పివి వ్యాక్సిన్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచి పాలకు సురేష్ పాల్గొని వ్యాక్సిన్ ను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హెచ్ పివి గర్భాశయ క్యాన్సర్ నివారణకు వ్యాక్సిన్ టీకాను 14 సంవత్సరాల ఆడపిల్లలు వేయించుకోవాలని అన్నారు. గతంలో ఈ వ్యాక్సిన్ లేక ఎంతో మంది క్యాన్సర్ పాడిన పడినారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇప్పుడు ఆ ఇబ్బంది లేకుండా వ్యాక్సిన్ రావడం మన అదృష్టంగా భావించాలని తెలిపారు. 10 మంది విద్యార్థులకు వ్యాక్సిన్ వేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఏఎన్ఎం మీనా కుమారి, సెక్రటరీ వెంకటేశ్వర్లు, అంగన్వాడీ టీచర్స్ కృష్ణవేణ, నాగమణి, ఆశా వర్కర్లు ఎల్లమ్మ, అరుణ, గ్రామ మహిళలు పాల్గొన్నారు.

# వాతావరణం అనుకూలించక సమస్య

### హుబ్లీ వెళ్లాల్సిన విమానం బెంగళూరుకు మళ్లింపు

హైదరాబాద్,ఏప్రిల్20: హైదరాబాద్ నుంచి హుబ్లీ వెళుతున్న ఫ్లై 91 విమానాన్ని బెంగళూరుకు దారి మళ్లించారు. వాతావరణం అనుకూలించకపోవడంతో విమానం గాల్లో ఉండగానే సాంకేతిక సమస్య ఎదురైనట్టు అధికారులు వెల్లడించారు. దీంతో విమానాన్ని దారి మళ్లించాల్సిన పరిస్థితి వచ్చిందని, విమానంలోని ప్రయాణికులంతా సురక్షితంగానే ఉన్నారని తెలిపారు. ఆదివారం రోజు సాంకేతిక సమస్యల వల్ల విమానం మూడు గంటలపాటు గాల్లోనే చక్కర్లు కొట్టింది. ఈ ఘటనతో ప్రయాణికులు భయాందోళనల కు గురయ్యారు. కొందరు భయంతో బిగ్గరగా ఏడుస్తూ, క్షేమంగా కిందకు దిగాలని ప్రార్థనలు చేశారు. ఆదివారం సాయంత్రం 3.30 గంటల సమయంలో హైదరాబాద్ నుంచి బయల్దేరింది. అది 4.30కి హుబ్లీ చేరుకోవాలి. కానీ వాతావరణం అనుకూలించకపోవడంతో దాన్ని బెంగళూరుకు దారి మళ్లించాల్సి వచ్చిందని సంబంధిత అధికారులు తెలిపారు. ఆ తర్వాత బెంగళూరు నుంచి తిరిగి సాయంత్రం 6.30కు ప్రారంభమైంది. హుబ్లీ చేరుకునేసరికి రాత్రి 11 గంటలు అయ్యింది. 22 మంది ప్యాసింజర్లు సురక్షితంగా ఉన్నారని అధికారులు వెల్లడించారు. ఇదిలాఉండగా, వాతావరణ పరిస్థితుల వల్ల ముంబయి నుంచి కొల్హాపూర్‌కు వెళ్లాల్సిన మరో విమానాన్ని గోవాకు మళ్లించారు. విమానంలో సమస్య ఏం లేదు, ఇందులోని ప్రయాణికులంతా సురక్షితంగా ఉన్నారని సంబంధిత అధికారులు తెలిపారు.

# డబుల్ బెడ్‌రూం ఇళ్లకు త్వరితగతిన సౌకర్యాలు కల్పించాలి

### పనులు పూర్తి చేసి అర్హులకు త్వరగా ఇళ్లు ఇవ్వాలి -- సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్

**మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, ఏప్రిల్ 20: :** మిర్యాలగూడ పట్టణంలోని పేదల కోసం నిర్మిస్తున్న డబుల్ బెడ్‌రూం ఇళ్ల సముదాయంలో కనీస సౌకర్యాలు కల్పించి వీలైనంత త్వరగా లబ్ధిదారులకు ఇళ్లు అందేలా చర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్ అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం స్థానిక సబ్ కలెక్టరేట్ కార్యాలయంలో హౌసింగ్ కార్పొరేషన్ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. డబుల్ బెడ్‌రూం ఇళ్ల వద్ద తాగునీరు, విద్యుత్, రోడ్డు వంటి మౌలిక సౌకర్యాలను త్వరగా ఏర్పాటు చేయాలని సూచించారు. ఇదివరకు ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న అర్హుల జాబితాను పరిశీలించి, ప్రస్తుతం అర్హత కలిగిన లబ్ధిదారులను కూడా గుర్తించి త్వరితగతిన ఎంపిక ప్రక్రియ పూర్తి చేయాలని ఆయన తెలిపారు. సమావేశంలో జిల్లా హౌసింగ్ అధికారి రాజ్ కుమార్, మునిసిపల్ కమిషనర్ జి. శ్రీనివాస్ తదితర అధికారులు పాల్గొన్నారు.



# ఎన్డీఏతోనే అభివృద్ధి సాధ్యం

### ఎంజిఆర్, ఎన్టీఆర్ మంచి మిత్రులు.. తమిళనాడు ప్రచారంలో చంద్రబాబు

కోయంబత్తూరు: ఏపీకి, తమిళనాడుకు ఎనలేని అనుబంధం ఉందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. తనకున్న రాజకీయ అనుభవంలో ఎంతోమంది నాయకులను చూశానని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ మాత్రం అరుదైన వ్యక్తి అని ప్రశంసించారు. దేశ గౌరవాన్నిమోదీ నిలబెట్టారని కొనియాడారు. మహిళలకు మోదీ అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని చెప్పుకొచ్చారు. సోమవారం తమిళనాడులోని ఎన్నికల ప్రచారంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. థల్లి నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి నగేష్ తరపున ప్రచారం చేశారు. ఈ సందర్భంగా సీఎం తమిళంలో ప్రసంగాన్ని ప్రారంభించారు. తనకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన వారికి ధన్యవాదాలు చెప్పారు. తన పుట్టినరోజున ఇక్కడకు వచ్చానని సీఎం చంద్రబాబు ప్రస్తావించారు. పుట్టిన రోజున ఇక్కడికి వచ్చానంటే ప్రాధాన్యం అర్థం చేసుకోవాలని అన్నారు. తమిళనాడులో ఈసారి జరిగే ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి నాయకులను ప్రజలు గెలిపించాలని కోరారు. తమిళభాషకు ఎంతో ప్రాధాన్యం ఉందని ఉద్ఘాటించారు. మనందరికీ మదరాసు రాజధానిగా పరిపాలన కొనసాగిందని తెలిపారు. తమిళ ప్రజలంటే క్రమశిక్షణ, శ్రమ కలిగిన వారు.. వారి విజయానికి అదే సూత్రమని చెప్పారు. ఎంతోమంది ప్రముఖులు, చరిత్రకారులు తమిళనాడు వారు ఉన్నారని ప్రస్తావించారు. దివంగత మాజీ సీఎం ఎన్టీఆర్ ద్రవిడ భాషలను ప్రోత్సహించారని చెప్పుకొచ్చారు. ద్రవిడ యూనివర్సిటీని ప్రారంభించారని ప్రస్తావించారు. ఎన్డీఏ కూటమికి ప్రజలు బ్రహ్మరథం పట్టారని తెలిపారు. డబుల్ ఇంజిన్ సర్కార్‌తోనే అభివృద్ధి సాధ్యమని ప్రజలు భావిస్తున్నారని అన్నారు.



# ప్రశ్న మరణిస్తే..
# సమాజం బతికున్నట్టేనా?

మానవ నాగరికత పరిణామ క్రమంలో అద్భుతమైన మలుపులన్నీ మెదడు పొరల్లో పుట్టిన ఒక చిన్న ఆలోచన నుండే ఆరంభమయ్యాయి. అడవిలో ఆకులను కప్పుకున్న ఆదిమానవుడు నేడు అంతరిక్షంలో నివాసాల గురించి ఆలోచిస్తున్నాడంటే, దానికి కారణం కేవలం సాంకేతికత మాత్రమే కాదు.ఆ సాంకేతికతను సృష్టించిన ఆలోచనా విప్లవం. సిద్ధార్థుడు బుద్ధుడు కావాలన్నా, గెలీలియో విశ్వ రహస్యాల కోసం జైలు శిక్షను భరించాలన్నా, అంబేడ్కర్ అణగారిన వర్గాల కోసం కలం పట్టి రాజ్యాంగాన్ని లిఖించాలన్నా వారి వెనుక ఉన్నది అకుంఠితమైన ఆలోచనా శక్తి. కానీ, దురదృష్టవశాత్తూ నేటి సమాజంలో ఆ చైతన్యం కరువవుతోంది. చేతిలో స్మార్ట్‌ఫోన్, కళ్ల ముందు ఇంటర్నెట్ ప్రపంచం ఉన్నా మేధోపరమైన నిశ్శబ్దం మనల్ని ఆవహిస్తోంది. అక్షరాస్యత పెరిగింది కానీ, విజ్ఞానం ఎక్కడ? డిగ్రీలు పెరిగాయి కానీ, విశ్లేషణ ఎక్కడ? అసలు ఈ ఆలోచనా విప్లవం ఎందుకు ఆగిపోయింది?మనం ఒక వింతైన సంస్కృతిలో బతుకుతున్నాం. ఇక్కడ విధేయత కు ఉన్న విలువ వివేచన కు లేదు. ఇంట్లో తల్లిదండ్రులు, బడిలో గురువులు, సమాజంలో పెద్దలు అందరూ చెప్పేది ఒక్కటే, మేము చెప్పింది విను, ఎదురు ప్రశ్న వేయకు. ఒక చిన్నారి ఏదైనా ఆచారం గురించి గానీ, నమ్మకం గురించి గానీ ఎందుకు? అని అడిగితే, ఆ ప్రశ్నకు సమాధానం వెతకడం మానేసి, ఆ పిల్లాడి నోరు నొక్కేయడం మనకు అలవాటు. ప్రశ్న అనేది మేధో వికాసానికి తొలి మెట్టు. ఆ మెట్టునే మనం చిన్నప్పుడే విరగ్గొడుతున్నాం. ప్రశ్నించే గొంతుకను అణిచివేసిన చోట విప్లవం ఎలా పుడుతుంది? అది కేవలం భయాన్ని, బానిసత్వాన్ని మాత్రమే పెంచుతుంది.నేడు మనకు సమాచారం దొరకడం ఒక సమస్యే కాదు. గూగుల్ తల్లి పుణ్యమా అని అరచేతిలోనే అపారమైన డేటా ఉంది. కానీ, దురదృష్టవశాత్తూ మనకు అందుతున్నది కేవలం సమాచారం (×అటశీతీఎఆశీఅ) మాత్రమే, జ్ఞానం (ఖఅశీఉశ్రీవసస్త్రవ) కాదు. వాట్సాప్ యూనివర్సిటీలో వచ్చే తప్పుడు సందేశాలను, సోషల్ మీడియాలో వైరల్ అయ్యే అసత్యాలను నిజమని నమ్మే స్థితికి మనం దిగజారిపోయాం. ఒక విషయాన్ని లోతుగా చదవడం, దాన్ని తర్కంతో విశ్లేషించడం అనే అలవాటు మృగ్యమైపోతోంది. మనం కేవలం కంటెంట్ వినియోగదారులు గా మారుతున్నాం తప్ప, ఆలోచనాపరులు గా కాదు. సముద్రమంత సమాచారంలో మునిగిపోతున్నా, ఒక్క చుక్క జ్ఞానాన్ని కూడా మనం ఒడిసిపట్టుకోలేకపోతున్నాం.మన పాఠశాలలు, కళాశాలలు నేడు జ్ఞాన కేంద్రాలుగా కాకుండా, కేవలం గుమస్తాలను తయారు చేసే ఫ్యాక్టరీలుగా మారిపోయాయి. ర్యాంకుల వేటలో, ప్యాకేజీల ఆశలో విద్యార్థులు తమ సృజనశీలతను కోల్పోతున్నారు. ఇంజనీరింగ్, మెడిసిన్ తప్ప మరో లోకం లేదన్నట్టుగా సమాజం ఒత్తిడి చేస్తోంది. సాహిత్యం, తత్వశాస్త్రం, కళలు, చరిత్ర వంటి సబ్జెక్టులు మనిషిని సంస్కారవంతుడిగా, సామాజిక స్పృహ ఉన్న పౌరుడిగా తీర్చిదిద్దుతాయి. కానీ, ఇవి డబ్బులు తెచ్చిపెట్టవు అనే కారణంతో వీటిని చిన్నచూపు చూస్తున్నాం. ఒక సమాజంలో తత్వవేత్తలు, ఆలోచనాపరులు కనుమరుగైతే, ఆ సమాజం మేధోపరంగా దివాలా తీసినట్టే లెక్క.చరిత్రను తిరగేస్తే, ప్రతి గొప్ప మార్పు గుంపుకు వ్యతిరేకంగా నిలిచిన వ్యక్తుల వల్లే సాధ్యమైంది. సోక్రటీస్ నుంచి వేమన వరకు అందరూ సమాజం నమ్మే తప్పుడు పోకడలను ప్రశ్నించినవారే. కానీ నేడు మనం వ్యక్తిగత ఆలోచన కంటే గుంపు ఆలోచన (+తీశీబజూ ఎష్ట్రఱఅఌ) కే ప్రాధాన్యత ఇస్తున్నాం. కులం పేరుతోనో, మతం పేరుతోనో, రాజకీయ పార్టీ పేరుతోనో మనం ఒక గొడుగు కింద చేరి, ఆ గొడుగు పైన ఉన్న నాయకుడు ఏం చెబితే దాన్నే వేదవాక్కుగా భావిస్తున్నాం. మనకంటూ ఒక సొంత విచక్షణ ఉందనే విషయాన్ని మర్చిపోతున్నాం. గుంపులో ఉండటం సురక్షితమే కావచ్చు, కానీ అక్కడ విప్లవం పుట్టదు. విప్లవం ఎప్పుడూ ఏకాకి మెదడులోనే మొలకెత్తుతుంది. ప్రజలు ఆలోచించడం మొదలుపెడితే అది రాజకీయ నాయకులకు ముప్పు. అందుకే వారు జనాన్ని నిరంతరం ఏదో ఒక భావోద్వేగంలోనో, ఉచిత పథకాల మత్తులోనో ముంచి ఉంచడానికి ప్రయత్నిస్తారు. విద్యావంతుడైన పౌరుడు ప్రశ్నలు వేస్తాడు, జవాబుదారీతనం కోరుతాడు. అదే అజ్ఞానంలో ఉన్న పౌరుడు కేవలం నినాదాలు చేస్తాడు. అభివృద్ధి అంటే రోడ్లు, భవనాలు మాత్రమే కాదు, ప్రజల ఆలోచనా విధానంలో వచ్చే మార్పు. కానీ నేటి రాజకీయాలు కేవలం ఎన్నికల చుట్టూ, ఓటు బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నాయి తప్ప, ఒక మేధోపరమైన సమాజాన్ని నిర్మించే దిశగా సాగడం లేదు. ఆకలి ఉన్నచోట తత్వశాస్త్రం ఉండదు అన్న మాట అక్షర సత్యం. సగటు మనిషి ఉదయం లేచినప్పటి నుండి రాత్రి పడుకునే వరకు రేపటి తిండి కోసం, పిల్లల చదువుల కోసం, ఆరోగ్య ఖర్చుల కోసం పోరాడుతూనే ఉన్నాడు. ఈ ఆర్థిక అభద్రత మనిషిని కేవలం ఒక యంత్రంలా మారుస్తోంది. ప్రశాంతంగా కూర్చుని సమాజం గురించి, భవిష్యత్తు గురించి ఆలోచించే తీరిక గానీ, మానసిక స్థితి గానీ నేటి యువతకు, సామాన్యులకు లేకుండా పోతోంది. బతుకు దెరువు కోసం చేసే నిరంతర యుద్ధంలో ఆలోచనా విప్లవం అనేది ఒక లగ్జరీగా మారిపోయింది.ఖచ్చితంగా సాధ్యమే! ఆలోచనా విప్లవాలు ఎప్పుడూ తుపాకీ గుళ్లతోనో, రక్తపాతంతోనో రావు. అవి చాలా నిశ్శబ్దంగా మొదలవుతాయి. బుద్ధుడి శాంతి మంత్రం మొదట కొద్దిమందితోనే మొదలైంది. కందుకూరి వీరేశలింగం సంస్కరణలు ఒక చిన్న అడుగుతోనే ఆరంభమయ్యాయి. ఈనాటికీ మనకు కావలసింది అటువంటి నిశ్శబ్ద విప్లవమే.పిల్లలను ప్రశ్నలు అడగనివ్వండి. వారు అడిగే 'ఎందుకు?' అనే ప్రశ్నకు విసుక్కోకుండా సమాధానం వెతకండి. సోషల్ మీడియా స్క్రీన్ల నుండి బయటపడి, గొప్ప మేధావుల పుస్తకాలను చదవడం అలవాటు చేసుకోవాలి. ఒక మంచి పుస్తకం వందమంది మిత్రులతో సమానం.ఏదైనా వార్త విన్నప్పుడు గానీ, సందేశం చూసినప్పుడు గానీ దాన్ని కళ్లు మూసుకుని నమ్మకుండా, అందులో నిజమెంత అని విశ్లేషించడం నేర్చుకోవాలి.మన తెలుగు నేల ఎంతోమంది గొప్ప ఆలోచనాపరులకు పుట్టినిల్లు. గురజాడ అప్పారావు గారు చెప్పినట్టు దేశమంటే మట్టి కాదోయ్ దేశమంటే మనుషులోయ్. ఆ మనుషులు ఆలోచించినప్పుడే దేశం ముందుకు వెళ్తుంది. శ్రీశ్రీ కవితలు మనల్ని నిద్రలేపాయి, కందుకూరి సంస్కరణలు మనల్ని నాగరికులను చేశాయి. ఇప్పుడు ఆ వారసత్వాన్ని ముందుకు తీసుకువెళ్లాల్సిన బాధ్యత మనపై ఉంది.చివరగా ఒక్క మాట ఆలోచనా విప్లవం రావడం లేదు అని బాధపడటం కంటే, ఆ విప్లవానికి మీరే ఒక చిరుదీపం అవ్వండి. మీరు మారితే మీ కుటుంబం మారుతుంది, కుటుంబాలు మారితే సమాజం మారుతుంది. సమాజం మారితే విధి మారుతుంది. మన ఆలోచనలే మన భవిష్యత్తుకు పునాదులు. కాబట్టి, నిద్రపోతున్న మేధస్సును తట్టి లేపుదాం. ప్రశ్నిద్దాం ఆలోచిద్దాం మార్పును ఆహ్వానిద్దాం!అడగడం మొదలుపెట్టండి విప్లవం మీ నుండే మొదలవుతుంది!



డా .సూర్యదేవర
రామకృష్ణ ,
9490754169

# అపార్ట్‌మెంట్ సెల్లార్‌లో మంటలు

### ఫైర్ సిబ్బంది రాకతో తప్పిన ముప్పు

హైదరాబాద్,ఏప్రిల్20(ఆర్ఎన్ఎ): గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం అగ్నిప్రమాదం సంభవించింది. అపార్ట్‌మెంట్ సెల్లార్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో అపార్ట్‌మెంట్ మొత్తం దట్టమైన పొగ అలముకుంది. ఈ ఘటనలో ఇద్దరు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది అక్కడకు చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. బిల్డింగ్ సెల్లార్‌లో షార్ట్ సర్క్యూట్ వల్ల ప్రమాదం జరిగినట్లు అగ్నిమాపక శాఖ అధికారులు తెలిపారు.ఈ ప్రమాదంలో సెల్లార్‌లోని 15 ద్విచక్ర వాహనాలు అగ్నికి ఆహుతయ్యాయి. తీవ్ర అస్వస్థతకు గురైన ఇద్దరిని స్థానిక ఆస్పత్రికి తరలించి చికిత్స అందజేస్తున్నారు. ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు.

## వంద రూపాయల అప్ప ఇవ్వనందుకు దాడి

### దంపతులపై దాడిలో భర్త మృతి

మంచిర్యాల: మంచిర్యాలలో దారుణం చోటుచేసుకుంది. అప్పు ఇవ్వలేదన్న కోపంతో ఓ వ్యక్తి ఘాతుకానికి ఒడిగట్టాడు. దంపతులపై కత్తితో దాడి చేశాడు. ఈ దాడిలో భర్త చనిపోగా.. భార్య పరిస్థితి విషమంగా ఉంది. పోలీసులు తెలిపిన వివరాల్లోకి వెళితే.. దండేపల్లి మండలం ముత్యంపేటకు చెందిన శంకరయ్య దుకాణం నిర్వహిస్తున్నాడు. ఆదివారం ఓ వ్యక్తి దుకాణం దగ్గరకు వచ్చాడు. 100 రూపాయలు అప్పు ఇవ్వమని అడిగాడు. ఇందుకు శంకరయ్య ఒప్పుకోలేదు. దీంతో ఆ వ్యక్తి గొడవకు దిగాడు. గొడవ చిలికిచిలికి గాలివానలా మారింది. విచక్షణ కోల్పోయిన ఆ వ్యక్తి శంకరయ్యపై కత్తితో దాడి చేశాడు. అడ్డం వచ్చిన శంకరయ్య భార్యపై కూడా దాడి చేశాడు. దాడి అనంతరం అక్కడినుంచి పరారయ్యాడు. తీవ్రంగా గాయపడ్డ శంకరయ్య దంపతులను స్థానికులు హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శంకరయ్య ప్రాణాలు విడిచాడు. ఆయన భార్య పరిస్థితి విషమంగా ఉంది.

# కావాలనే రేంవత్ సభకు పోటీ

### జగిత్యాల సభపై మండిపడ్డ పిసిసి చీఫ్



హైదరాబాద్: సీఎం రేవంత్ రెడ్డి రైతుసభకు సభకు పోటీగా కేసీఆర్ సభ పెట్టారని తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆరోపించారు.రేవంత్ సభ 20 రోజుల ముందే ఫిక్స్ అయిందని గుర్తు చేశారు. కేసీఆర్‌కి మాది కౌంటర్ ప్రోగ్రాం కాదని కుండబద్దలు కొట్టారు. ఆశల పల్లకిలో ఊరేగించడం బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కి అలవాటేనంటూ వ్యంగ్యంగా అన్నారు. జీవన్ రెడ్డికి కేసీఆర్ ఏం ఆశలు చూపించారో అంటూ ఎద్దేవా చేశారు. కేసీఆర్ అనే పులి ఫాం హౌస్‌కే పరిమితమైందని విమర్శించారు. పులి తిన్న ఆవుల గురించి బయటపెడతామని ఆయన స్పష్టం చేశారు. సోమవారం హైదరాబాద్‌లో పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ విలేకర్లతో మాట్లాడుతూ.. కేసీఆర్‌ను దగ్గర నుంచి చూస్తేనే జీవన్ రెడ్డికి ఆయన కథేమిటనేది అర్థమవుతుందన్నారు. జీవన్ రెడ్డి చేస్తున్న విమర్శలు ఆయన ఎమ్మెల్యే, ఎంపీగా పోటీ చేసినప్పుడు కనిపించ లేదా? అని ఆయన్ని సూటిగా ప్రశ్నించారు. మేడిగడ్డలో కేసీఆర్ చేసిన మోసాలపై జీవన్ రెడ్డే తమకు పాఠాలు చెప్పారని ఈ సందర్భంగా టీ పీసీసీ చీఫ్ గుర్తు చేసుకున్నారు. అలాంటి జీవన్ రెడ్డి ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీకి కోరస్ ఇస్తున్నాడని విమర్శించారు. గతంలో కేకే, డీఎస్ లాగే జీవన్ రెడ్డి కూడా బాధపడుతారని చెప్పారు. రేవంత్ రెడ్డిని తెలంగాణ ప్రజలు కోరుకున్నారని స్పష్టం చేశారు. రేవంత్ పోవాలి మార్పు రావాలి అనే హక్కు జీవన్ రెడ్డికి ఎక్కడిదని అంటూ ఆయనపై పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ నిప్పులు చెరిగారు.

# విజయ్ విడాకుల కేసు..
## ఆరోజు ఇద్దరూ హాజరుకావాలి: కోర్టు ఆదేశం

(మొదటి పేజీ తరువాయి)



చెన్నై,ఏప్రిల్20(ఆర్ఎన్ఎ): కోలీవుడ్ స్టార్ హీరో, టీవీకే అధినేత విజయ్ వ్యక్తిగత జీవితం హాట్ టాపిక్ గా మారింది. ఒక వైపు రాజకీయంగా ప్రత్యర్థుల నుంచి విమర్శలు, మరోవైపు వైవాహిక బంధంలో ఒడిదుడుకులు ఇప్పుడు దళపతినిఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. విజయ్ భార్య సంగీత దాఖలు చేసిన విడాకుల పిటిషన్ పై చెంగల్పట్టు కోర్టు విచారణను జూన్ 15కు వాయిదా వేసింది. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల హీట్ పెరుగుతున్న నేపథ్యంలో ఈ పరిమాణాలు మరింత ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే విజయ్ – సంగీత జంట పరస్పర అంగీకారంతో విడిపోయేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఈ మేరకు శనివారం చైన్నైలో ఇరువురి లాయర్లు కలిసి చర్చించినట్లు సమాచారం. విడిపోయేందుకు తాను సిద్ధంగా ఉన్నానని అయితే సెటిల్ మెంట్ కింద ఎన్నికల అఫిడవిట్ లో ప్రకటించిన ఆస్తుల ఆధారంగా , తన ఇద్దరు పిల్లలు భవిష్యత్తు కోసం సుమారు రూ. 250 కోట్లు భరణం సంగీత కోరినట్లు టాక్ వినిపిస్తోంది. అయితే విజయ్ మాత్రం సంగీతకు రూ. 35 కోట్లు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని సమచారం. కుమారుడు, కుమార్తె బాగోగులు తాను చూసుకుంటానని విజయ్ అన్నట్లు తెలుస్తోంది. అయితే విడాకుల వ్యవహారం కోర్టులో విచారణ జరుగుతున్న నేపథ్యంలో దీనిపై ఇంకా తుది నిర్ణయం తీసుకోదని సమాచారం. విజయ్ నుంచి విడాకుల కోసం ఈ ఏడాది ఫిబ్రవరిలో సంగీత పిటిషన్ దాఖలు చేశారు. అందులో ఆమె పేర్కొన్న అంశాలు కోలీవుడ్‌లో కలకలం రేపుతున్నాయి. విజయ్ ఒక నటితో వివాహేతర సంబంధం పెట్టుకున్నారని ఆరోపించారు. తనను మానసిక, శారీరక వేధింపులకు గురిచేశారని, కనీస ఆర్థిక స్వేచ్ఛ కూడా ఇవ్వలేదని పిటిషన్‌లో పేర్కొన్నారు. తన కదలికలపై ఆంక్షలు విధించారని, మాటలతో తీవ్రంగా కించపరిచారని ఆమె వాపోయారు. తమిళనాడులో ఏప్రిల్ 23న అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. మే 4న ఫలితాలు వెలువడనున్నాయి. తన సొంత పార్టీ 'తమిళగ వెట్రి కళగం' ద్వారా రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించిన విజయ్‌కు ఈ ఎన్నికలు అత్యంత కీలకం.

# టెక్నాలజికల్ యూనివర్సిటీలో కరువైన టెక్నాలజీ

## పీహెచ్‌డీ స్కాలర్స్ చల్లా రామకృష్ణ రెడ్డి



**కూకట్ పల్లి, ఏప్రిల్ 20 (క్రైమ్ మిర్రర్) :** జవహర్‌లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ లో సీసీటీవీ సర్వైలెన్స్ వ్యవస్థలో ఉన్న తీవ్ర లోపాలపై పరిశోధక విద్యార్థులు, బీటెక్ విద్యార్థి ప్రతినిధులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.క్యాంపస్‌లో జరుగుతున్న అనేక ఘటనలకు సరైన ఆధారాలు లేకపోవడానికి ప్రధాన కారణం సమర్థవంతమైన సీసీటీవీ వ్యవస్థ లేకపోవడమేనని వారు పేర్కొన్నారు. కొన్నిచోట్ల సీసీటీవీ ఫుటేజీ రికార్డ్ అయినప్పటికీ, అది తొలగించబడటం లేదా మార్పులు చేయబడటం వంటి ఘటనలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఇటీవల కిన్నెర హాస్టల్ వద్ద జరిగిన ఘటనలో సీసీటీవీ ఫుటేజీ తొలగించబడినట్లు సమాచారం రావడం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తుందని అన్నారు. ఈ నేపథ్యంలో యూనివర్సిటీని "టెక్నాలజికల్ యూనివర్సిటీ"గా పిలుస్తున్నప్పటికీ, ప్రాథమిక భద్రతా టెక్నాలజీ వ్యవస్థలు లేకపోవడం బాధాకరమని విమర్శించారు.విద్యార్థుల భద్రత దృష్ట్యా క్యాంపస్ మొత్తం మీద సమగ్ర సీసీటీవీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని, ముఖ్యంగా హాస్టల్స్, గేట్లు, గ్రౌండ్స్, అకాడమిక్ బ్లాక్స్, లైబ్రరీ, ఆడిటోరియంలు, ఇతర ముఖ్య ప్రదేశాలలో కెమెరాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ముఖ్యంగా సీసీటీవీ ఫుటేజీని సురక్షితంగా నిల్వ చేయడం, కనీసం 90--180 రోజుల వరకు రికార్డులను భద్రపరచడం, ఫుటేజీ యాక్సెస్‌ను ఉన్నతాధికారులకు మాత్రమే పరిమితం చేయడం, సిస్టమ్‌పై క్రమం తప్పకుండా ఆడిట్లు నిర్వహించడం వంటి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమస్యలపై తక్షణ చర్యలు తీసుకోవాలని జేఎన్‌టీయూహెచ్ రిజిస్ట్రార్‌కు వినతి పత్రం సమర్పించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పిథాని సందీప్ గౌడ్, బీటెక్ విద్యార్థులు సాయిరామ్, హర్ష, సంపత్, మనీష్, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు

### కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన కెపిహెచ్బి డివిజన్ అధ్యక్షుడు సత్తార్

**కూకట్ పల్లి, ఏప్రిల్ 20 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. కెపిహెచ్బి డివిజన్ అధ్యక్షుడు సత్తార్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి టిడిపి శ్రేణులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో హైదరాబాద్ నగరాన్ని అభివృద్ధి పథంలో తీసుకొని వెళ్లిన గొప్ప విజన్ ఉన్న నేత చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. అదేవిధంగా అమరావతిని సైతం ఇలానే ముందుకు తీసుకొని వెళ్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తూ ముందుకు సాగే దిశగా ఆయురారోగ్యాలతో ఉండాలని వారు కోరుకున్నారు. అనంతరం వివిధ కార్యక్రమాలను నిర్వహించారు.

## ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొన్న మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి,దైద రవీందర్

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం అరెగూడెం గ్రామంలో అత్యంత వైభవంగా నిర్వహించినశ్రీసీతారామచంద్రస్వామి సహిత శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవాలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ,పాడిపంటలతో ,సుఖసంతోషాలతో ఉండాలని ఆ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి, దైద రవీందర్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కోమటి రెడ్డి చినవెంకట్ రెడ్డి చిట్యాల మాజీ మున్సిపల్ చైర్మన్ కందమళ్ళ శిశుపాల్ రెడ్డి సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కంచర్ల వెంకట్ రెడ్డి సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగంపల్లి శ్యామ్అరెగూడెం గ్రామ సర్పంచ్ గుడిపాటి లక్ష్మీ నరసింహ చిట్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ,జనార్ధన్ రెడ్డిఅరెగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, నీలకంఠం లింగస్వామి పెద్ద కాపర్తి కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు , నాగంపల్లి కిశోర్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ,దశరథ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాములు, శేఖర్,దయాకర్,శేఖర్ బాబు,శ్రీను మరియు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## టేకుమట్ల శివార్లలో పేకాట రాయుళ్ల గుట్టురట్టు

### పది మంది అరెస్ట్... నగదు, ఫోన్లు స్వాధీనం

**జైపూర్, ఏప్రిల్ 20 (క్రైమ్ మిర్రర్):** మండల పరిధిలోని టేకుమట్ల గ్రామ శివార్లలో గుట్టుచప్పుడు కాకుండా కొనసాగుతున్న పేకాట స్థావరంపై పోలీసులు మెరుపుదాడి చేసి పది మందిని అరెస్ట్ చేశారు. మరో ఇద్దరు పరారయ్యారు.పోలీసుల వివరాల ప్రకారం... నిర్మానుష్య ప్రాంతంలో డబ్బులు పందెంగా పెట్టి పేకాట ఆడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం అందడంతో స్థానిక ఎస్ఐ జి. రాజశేఖర్ తన సిబ్బందితో కలిసి సోమవారం ఆకస్మిక దాడి నిర్వహించారు. పోలీసులను గమనించిన జూదరులు పారిపోయేందుకు ప్రయత్నించగా, పోలీసులు వెంబడించి పది మందిని అదుపులోకి తీసుకున్నారు.అరెస్టయిన వారి వద్ద నుంచి రూ.16,600 నగదు,మూడు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్సై తెలిపారు.పట్టుబడిన వారిలో షేక్ సాదిక్,గోనె పవన్ కళ్యాణ్, బేద శ్రీనివాస్, భాస్కర్ల సుమన్,గోదారి రాయలింగు,గోపగాని ఆకాష్ గౌడ్, కెమెర మహేష్ ,సంకసాల తరుణ్,గోనె యాదగిరి, కొండ రాకేశ్ ఉన్నారు. గోనె రాజ బాపు, మహమ్మద్ అక్బర్ పరారీలో ఉన్నట్లు పేర్కొన్నారు.అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

## మంచినీటి సమస్యను పరిష్కరించండి... పాపిరెడ్డి నగర్ అధ్యక్షులు చంద్రారెడ్డి

**కూకట్ పల్లి, ఏప్రిల్ 20 (క్రైమ్ మిర్రర్) :** వెంకటేశ్వర నగర్ డివిజన్ పాపిరెడ్డి నగర్ లోని బ్లాక్.. సి, రోడ్ నెం.5లో నెలకొని ఉన్న మంచినీటి సమస్యను పరిష్కరించాలని బస్తి అధ్యక్షులు ఊట్ల చంద్రారెడ్డి జలమండలిలో సోమవారం జరుగుతున్న ప్రజాపాలనలో భాగంగా డిజిఎం శ్రీనివాస్ రాజును కలిసి వినతిపత్రాన్ని అందిస్తూ విజ్ఞప్తి చేశారు. ఇదే విషయమై ఇప్పటికే శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ కి వినతినందించమని ,ఆయన అదేశాలమేరకు సోమవారం జలమండలి ప్రజావాణిలో వినతినందించినట్లు చంద్రారెడ్డి తెలిపారు. సమస్య పరిష్కరించేందుకు జలమండలి అధికారులు సానుకూలంగా స్పందించినట్లు చంద్రారెడ్డి తెలియజేశారు. కార్యక్రమంలో జలమండలి మేనేజర్ అనిల్, పాపిరెడ్డి నగర్ వాసులు వనం ఆంజనేయులు, భాస్కర్ గుప్తా, రమేష్, ఏ. చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.




## అంబేడ్కర్ ఆశయాలకు అంకితభావం... రాజగృహ, చైత్యభూమిలో కర్కనాగరాజు కుటుంబం ఘన నివాళి

**బాలానగర్, ఏప్రిల్ 20 (క్రైమ్ మిర్రర్) :** ప్రపంచ పీడిత ప్రజలకు దారిదీపంగా నిలిచిన మహామానవుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్ఫూర్తి కేంద్రాలైన ముంబైలోని రాజగృహ, చైత్యభూమిలను తెలంగాణ అంబేద్కరైట్ కుటుంబం ఘనంగా సందర్శించింది. సోమవారం ముంబైలోని దాదర్ ప్రాంతంలో ఉన్న ఈ చారిత్రాత్మక ప్రదేశాలకు హైదరాబాద్ నుంచి విచ్చేసిన ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు, ప్రముఖ కార్మిక నాయకులు కర్కనాగరాజు తన కుటుంబ సభ్యులతో కలిసి చేరుకుని బాబాసాహెబ్‌కు భక్తిశ్రద్ధలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కర్కనాగరాజు మాట్లాడుతూ "రాజగృహ, చైత్యభూమి వంటి బహుజన చారిత్రాత్మక ప్రదేశాలు మా ఉద్యమానికి అపారమైన బలం ఇస్తాయి. బాబాసాహెబ్ ఆలోచనలు మా జీవితాలకు మార్గదర్శకం. ఆయన ఆశయాల సాధన కోసం మరింత శ్రమించేందుకు ఇక్కడే ప్రతిజ్ఞ చేస్తున్నానని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో స్వాగతం పలికిన ముంబై నాయకులు, స్థానిక ఎం.టి.బి.ఎఫ్ నాయకులు, గాయకులు భీంరత్న మాలజీ, బొమ్మ రాములు మహరాజ్, జర్నలిస్ట్ గుర్రం నరేష్ మహరాజ్, రమేష్ చౌవల్, మూలనివాసి మాలజీ, కర్కప్రేమ్, బొమ్మ అనిల్ కుమార్ మహరాజ్ కర్కనాగరాజు కుటుంబాన్ని ఆత్మీయంగా ఆహ్వానించారు. బుద్ధుని పంచశీల ఖండువలతో సత్కరించి అతిథులైన తెలంగాణ కుటుంబానికి బుద్ధుడి పంచశీల ఖండువలు కప్పి, ముంబై మహానగరానికి సాదర స్వాగతం పలికారు. ఈ కార్యక్రమం ఆధ్యాత్మికత, సమానత్వం, సోదరభావాన్ని ప్రతిబింబిస్తూ ప్రత్యేకంగా నిలిచిందని, అంబేడ్కర్ ఆశయాలను హృదయంలో పెట్టుకున్న ఈ సందర్శన కేవలం యాత్ర మాత్రమే కాకుండా, బహుజన ఉద్యమానికి మరింత శక్తినిచ్చే సంకల్ప యాత్రగా నిలిచింది.



## అధిముల రాముపై వచ్చిన ఆరోపణల్లో వాస్తవం లేదు

### నిధుల గోల్‌మాల్‌పై ప్రశ్నించినందుకే కక్షసాధింపు చర్యలు

### దళిత సంక్షేమ సంఘం కోశాధికారి సుంకే దీప్తి

**బాలానగర్, ఏప్రిల్ 20 (క్రైమ్ మిర్రర్) :** తెలంగాణ దళిత సంక్షేమ సంఘం మాజీ అధ్యక్షుడు అధిముల రాము పై ఇటీవల కొన్ని దినపత్రికల్లో వచ్చిన కథనాలను సంఘం క్రియాశీల సభ్యులు తీవ్రంగా ఖండించారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ ఆ వార్తలు కేవలం దుష్ప్రచారమేనని కొట్టిపారేశారు. అంబేద్కర్ జయంతి ఉత్సవాల వేళ ఎమ్మెల్యేను మభ్యపెట్టారన్న వార్తల్లో నిజం లేదని, వ్యవస్థాపక సభ్యులుగా తాము ఎంతో కాలంగా సంఘం అభివృద్ధి కోసం శ్రమిస్తున్నామని సభ్యులు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సంఘం కోశాధికారి సుంకే దీప్తి మాట్లాడుతూ సంచలన విషయాలను వెల్లడించారు. ఇటీవల జరిగిన జయంతి ఉత్సవాలకు వచ్చిన విరాళాలు, ఖర్చుల వివరాలను అడిగినందుకే తమపై బురదజల్లుతున్నారని ఆమె ఆరోపించారు."సంఘానికి రావాల్సిన విరాళాలను కొందరు తమ వ్యక్తిగత ఖాతాలకు మళ్లించుకున్నారు. దీనిపై వివరణ కోరినందుకే మాపై తప్పుడు వార్తలు రాయిస్తున్నారు."సుంకే దీప్తి, కోశాధికారి. కనీసం ప్రాథమిక సమాచారం సేకరించకుండా, తమ వివరణ తీసుకోకుండా ఏకపక్షంగా వార్తలు ప్రచురించడం పట్ల సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇది పత్రికా విలువలకే విరుద్ధమని వారు పేర్కొన్నారు. సంఘంలో ఉన్న అంతర్గత విభేదాలను చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని, అంతే తప్ప అనవసరమైన ఆరోపణలతో దళిత సంక్షేమ సంఘం ప్రతిష్టను బజారున పడేయవద్దని సభ్యులు కోరారు. తక్షణమే సంఘం పేరుతో ఒక అధికారిక బ్యాంకు ఖాతా ప్రారంభించాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సంఘం సభ్యులు, ఇతర ముఖ్య నేతలు పాల్గొని అధిముల రాముకు తమ పూర్తి మద్దతు ప్రకటించారు.



క్రైమ్ మిర్రర్ తెలుగు వెబ్‌సైట్‌కు
కంటెంట్ రైటర్లు కావలెను
సీనియర్లకు మాత్రమే ప్రాధాన్యం



తెలుగులో న్యూస్, ఇన్వెస్టిగేటివ్ రిపోర్టింగ్, సోషల్ అప్‌డేట్స్ మరియు ఫీచర్ రైటింగ్‌లో ఆసక్తి ఉన్న వారికి మంచి అవకాశం.

క్రైమ్ మిర్రర్ తెలుగు డిజిటల్ మీడియా టీమ్ విస్తరణలో భాగంగా అనుభవజ్ఞులైన కంటెంట్ రైటర్లు (సీనియర్ జర్నలిస్టులు, సబ్ ఎడిటర్లు) అవసరం.

తెలుగు భాషపై పట్టు, వార్తా రచనా నైపుణ్యం ఉండాలి. రాజకీయ, క్రైమ్, సోషల్ ఇష్యూస్, ఫీల్డ్ రిపోర్టింగ్‌పై అనుభవం ఉంటే ప్రాధాన్యం.

న్యూస్ వెబ్‌సైట్, ప్రింట్, డిజిటల్ జర్నలిజంలో కనీసం 1 సంవత్సరాల అనుభవం తప్పనిసరి.

స్వతంత్రంగా వార్తలు సిద్ధం చేయగలగాలి, ఫ్యాక్ట్ చెక్ అవగాహన ఉండాలి.

సీనియర్ కంటెంట్ రైటర్స్, సబ్ ఎడిటర్ (డెస్క్ న్యూస్ ఎడిటింగ్), ఫీల్డ్ రిపోర్టర్, ప్రాంతీయ కవరేజ్ కోసం.

సీనియర్ జర్నలిస్టులు, డెస్క్ అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.

ఫ్రీలాన్స్ లేదా పార్ట్‌టైమ్ ఆధారంగా కూడా అవకాశాలు అందుబాటులో ఉన్నాయి.

9393929595




# "వడ్డెరలకు న్యాయం చేయాలి...

## తప్పుడు జనాభా గణాంకాలు సరిచేయాలి"

**కూకట్ పల్లి, ఏప్రిల్ 20 (క్రైమ్ మిర్రర్):** బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వడ్డెర సమాజానికి సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం సాధించడమే లక్ష్యంగా పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని జాతీయ వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షులు పీట్ల శ్రీధర్ అన్నారు. ప్రభుత్వం ప్రకటించిన వడ్డెరల జనాభా గణాంకాలు వాస్తవానికి విరుద్ధమని ఖండిస్తూ, ఖచ్చితమైన సర్వే నిర్వహించాలని డిమాండ్ చేశారు. బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో జాతీయ వడ్డెర సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో నాయకులు సమగ్రంగా తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షులు పీట్ల శ్రీధర్ మాట్లాడుతూ, వడ్డెర సమాజానికి న్యాయం చేయడమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రభుత్వం ప్రకటించిన జనాభా గణాంకాలు పూర్తిగా తప్పుదోవ పట్టించేవని విమర్శిస్తూ, వాస్తవ పరిస్థితులను ప్రతిబింబించేలా సమగ్ర సర్వే నిర్వహించాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా ఉన్న వడ్డెరలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి వారి సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లడం తమ బాధ్యతగా భావిస్తున్నామని ఆయన అన్నారు. సమాజానికి గుర్తింపు, గౌరవం, హక్కులు పూర్తిస్థాయిలో అందే వరకు తమ పోరాటం ఆగదని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వడ్డెర సమాజం ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావిస్తూ సరైన జనగణన లేకపోవడం, తగిన రిజర్వేషన్లు అందకపోవడం, ఉపాధి అవకాశాలు లేకపోవడం, విద్యలో వెనుకబడటం వంటి అంశాలు సమాజ అభివృద్ధికి పెద్ద అడ్డంకులుగా మారాయని పేర్కొన్నారు. బీసీ-ఏ వర్గంలో 106వ స్థానం, సమగ్ర వెనుకబడిన సూచీలో 225వ స్థానం దక్కడం వడ్డెరల పరిస్థితిని స్పష్టంగా చూపిస్తున్నదని తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులు వల్లెపు శివకుమార్ మాట్లాడుతూ, వడ్డెర సమాజ సమస్యలను రాష్ట్ర, జిల్లా స్థాయిలలో నిరంతరం ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్తున్నామని తెలిపారు. వివిధ ప్రాంతాల్లో సమావేశాలు నిర్వహిస్తూ వినతిపత్రాలు అందజేస్తున్నామని, సమాజంలో అవగాహన పెంపొందించేందుకు ర్యాలీలు, చర్చా కార్యక్రమాలు చేపడుతున్నామని వివరించారు. వడ్డెరలు విద్య, ఉపాధి రంగాల్లో వెనుకబడటానికి ప్రధాన కారణం ప్రభుత్వాల నిర్లక్ష్యమేనని ఆయన అభిప్రాయపడ్డారు. సమాజ ఐక్యతతోనే సమస్యలకు పరిష్కారం సాధ్యమని ఆయన పిలుపునిచ్చారు. గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు బోదాస్ రవి మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రకటించిన 5,43,571 మంది (1.8%) జనాభా గణాంకం పూర్తిగా తప్పుదారి పట్టించేదని తీవ్రంగా విమర్శించారు. వాస్తవానికి వడ్డెరల సంఖ్య దీనికంటే ఎంతో ఎక్కువగా ఉందని, ఈ విధమైన గణాంకాలతో సమాజాన్ని చిన్నచూపు చూడటానికి ప్రయత్నిస్తున్నారని ఆయన ఆరోపించారు. యువత, మహిళలు ఉద్యమంలో చురుకుగా పాల్గొని సమాజ అభివృద్ధికి ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో దాదాపు శూన్య ప్రాతినిధ్యం ఉండగా, ప్రైవేట్ రంగంలో కూడా కేవలం 3 నుంచి 6 శాతం వరకు మాత్రమే అవకాశాలు లభిస్తున్నాయని వెల్లడించారు. వడ్డెరల హక్కుల సాధన కోసం మూడు దశల్లో ఉద్యమాన్ని చేపట్టనున్నట్లు నాయకులు తెలిపారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, తదుపరి దశలో ర్యాలీలు, ధర్నాలు వంటి నిరసనలు చేపట్టడం, చివరగా కోర్టుల ద్వారా న్యాయపోరాటం చేయడం వంటి కార్యాచరణను అమలు చేస్తామని చెప్పారు. అవసరమైతే జాతీయ స్థాయిలో కూడా పెద్ద ఎత్తున ఉద్యమాన్ని ప్రారంభిస్తామని హెచ్చరించారు. రాజకీయ ప్రాతినిధ్యం విషయంలో కూడా నాయకులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. తమ జనాభాకు అనుగుణంగా టికెట్లు, పదవులు ఇవ్వాలని అన్ని రాజకీయ పార్టీలను డిమాండ్ చేస్తూ, ప్రజాస్వామ్య పద్ధతుల్లో పోరాటాన్ని కొనసాగిస్తామని తెలిపారు. అవసరమైతే ఢిల్లీ స్థాయిలో కూడా తమ స్వరాన్ని వినిపిస్తామని స్పష్టం చేశారు. వడ్డెర మహిళలకు నాయకత్వంలో ప్రాధాన్యత కల్పిస్తామని, యువత చదువు, క్రమశిక్షణ, ఐక్యతతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

మొత్తంగా వడ్డెరల హక్కుల కోసం ఇది ప్రారంభం మాత్రమేనని, పూర్తి న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుందని నాయకులు స్పష్టం చేశారు. ప్రతి వడ్డెర సంఘం సభ్యుడు నాయకుడిగా ఎదిగి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాతీయ యువజన అధ్యక్షులు వేముల భరత్, జాతీయ కోఆర్డినేటర్ మల్లె కృష్ణ, పల్లపు రమేష్, పీట్ల శివకుమార్, జరుపటి రాజు, జెరుపటి మధు, దండు గుల లక్ష్మీనారాయణ, కొడగంటి కృష్ణ, జెరుపటి మధు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఇందారంలో ఉచిత వైద్య శిబిరం

### సింగరేణి--ఎస్టిపిపి ఆధ్వర్యంలో నిర్వహణ

**జైపూర్, ఏప్రిల్ 20 (క్రైమ్ మిర్రర్):** జైపూర్ మండలం ఇందారం గ్రామంలో సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ఆధ్వర్యంలో సోమవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరానికి గ్రామస్థులు హాజరై వైద్య సేవలు పొందారు. ప్లాంట్ ప్రభావిత గ్రామాల ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం సింగరేణి యాజమాన్యం ప్రత్యేకంగా ఈ శిబిరాలను నిర్వహిస్తున్నట్లు ఈడి సిహెచ్. చిరంజీవి తెలిపారు. ప్రజల ఆరోగ్య పరిస్థితులను ముందుగానే గుర్తించి నివారణ చర్యలు చేపట్టడమే లక్ష్యమన్నారు. గ్రామ ప్రజలు ఇలాంటి శిబిరాలను వినియోగించుకోవాలని సూచించారు. శిబిరంలో మహిళలు, వృద్ధులు, రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు పంపిణీ చేసినట్లు డా. కె. పవన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు

# కార్మికుడికి రావలసిన గ్రాడ్యుయేట్ డబ్బులు ఇప్పించిన

### బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 20 (క్రైమ్ మిర్రర్):** "కుత్బుల్లాపూర్ సుభాష్ నగర్ ఇండస్ట్రీ ఏరియా లో" ఫ్యాన్ కంపెనీలో గత ఆరు సంవత్సరాల నుండి నాగేశ్వరా రెడ్డి అనే కార్మికుడు కంపెనీ లో పనిచేసేవాడు, కంపెనీ ఓనర్ ఎండి, ఏమి కారణాలు లేకుండా నాగేశ్వరా రెడ్డి, ని ఫ్యాన్ కంపెనీలో నుంచి తీసివేయడం జరిగింది... నాగేశ్వరా రెడ్డి అనే కార్మికుడికి రావలసిన గ్రాడ్యుయేట్ డబ్బులు "ముప్పై వేల/- 30000/-" రూపాయలు రావాల్సి ఉండగా అవి ఇవ్వకపోవడంతో పలుమార్లు కంపెనీ యజమాన్యాన్ని ఎన్నిసార్లు అడిగినా నాగేశ్వర రెడ్డి పట్ల నిర్లక్ష్యం వహిస్తూ తనను ఏదో రకంగా కంపెనీ యజమాన్యం పట్టించుకోవడం లేదు అని తెలుసుకొని అడిగి అడిగి విసుగు చెందిన కార్మికుడు నాగేశ్వరరెడ్డి తనకు ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే కార్మికులకు న్యాయం చేస్తారని తోటి కార్మిక మిత్రుల ద్వారా తెలుసుకొని, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి గురించి తెలుసుకొని తన కార్యాలయం వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించారు.. వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవి హుటాహుటిన కంపెనీ వద్దకు బయలుదేరి కంపెనీ యజమాన్యంతో పలుమార్లు చర్చించి కార్మికుడు నాగేశ్వర రెడ్డి కి రావలసిన గ్రాడ్యుయేట్ డబ్బులు "30 వేల" రూపాయలు ఇప్పించడం జరిగింది... కార్మికుడు, మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ అంగన్వాడీ ఆయాకి ఘన నివాళి

### అర్పించిన సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 20:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం మరియు గ్రామ పంచాయతీ మధీర కామునిగూడెంలో మాజీ అంగన్వాడీ ఆయా కమ్మగాని సిద్దమ్మ అనారోగ్యంతో మరణించటంతో వారి కుటుంబాన్ని సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్ పరామర్శించి సిద్ధమ్మ మృతదేహం పైన పూల మాల వేసి ఘనంగా నివాళి అర్పించటం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బీసు చందర్ గౌడ్, వార్డు మెంబెర్ లోడి శ్రీనివాస్, నాయకులు నాతి రాజు గౌడ్, కామునిగూడెం గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు

### దార్శనికుడు , పరిపాలనాధ్యక్షుడు చంద్రబాబు

### టీడీపీ హుజూర్నగర్ పట్టణ అధ్యక్షులు కొమ్మగాని వెంకటేశ్వర్లు గౌడ్

**క్రైమ్ మిర్రర్, హుజూర్ నగర్ :** దార్శనికుడు , పరిపాలనాధ్యక్షుడు చంద్రబాబు నాయుడు అని ఆయన హయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఎంతో అభివృద్ధి చెందిందని తెలుగుదేశం పార్టీ హుజూర్నగర్ పట్టణ పార్టీ అధ్యక్షులు కొమ్మగాని వెంకటేశ్వర్లు గౌడ్ అన్నారు. సోమవారం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు 76వ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాడు సైబరాబాద్ నేడు అమరావతి మహా నగరాలను నియమించి గొప్ప చక్రవర్తిగా చంద్రబాబు కీర్తించబడ్డాడన్నారు. ఏడుకొండల వెంకటేశ్వర్ల స్వామి ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తో పాటు తెలంగాణ ప్రజల ఆంకాంక్షల కొరకు చంద్రబాబు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి, సీనియర్ పార్టీ నాయకులు మేకల వెంకటేశ్వర్లు యాదవ్ ,వెంకటపతి రాజు , జక్కుల కిరణ్ యాదవ్, దాసరి నరసింహ రావు , నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






# మైలార్‌దేవ్‌పల్లిలో ఘనంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు

**గండిపేట. : ( క్రైమ్ మిర్రర్ ):** మైలర్ దేవ్‌పల్లి డివిజన్ పరిధిలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. భావన ఋషి కాలనీలోని శ్రీ మార్కండేయ పద్మశాలి ట్రస్ట్ భవనంలో జరిగిన ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అభిమానులు పాల్గొన్ని కేక్ కట్ చేసి ముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడిన వారు నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధికి చేస్తున్న కృషిని కొనియాడుతూ, ఆయన నాయకత్వంలో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏర్వ సత్యనారాయణ, కాశీగారి యాదగిరి, బండారి యాదగిరి, సంతోష్ గౌడ్, ప్రేమ్ కుమార్, వెంకటరావు, ప్రభాకర్ గౌడ్, శివకుమార్, భాస శ్రీనివాస్, ఉస్కెమూరి విజయ్ కుమార్, గంజి వెంకటేష్, బుచ్చయ్య గుప్త, దొంత రాజు, కల్లెం లక్ష్మారెడ్డి, యంజాల శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
విలేకరులు కావలెను
క్రైమ్ మిర్రర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు రంగారెడ్డి జిల్లా, మండలవారీగా, షాద్నగర్, కేశంపేట, కడ్తాల్, కందుకూరు, కొత్తూరు, తలకొండపల్లి అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను.
ఆసక్తిగలవారు ఈక్రింది నెంబరుకు సంప్రదించగలరు.
Email ID: crimemirrorts@gmail.com
9393 44 6188

# అంగన్వాడీ కేంద్రాలలో అక్షరాభ్యాస కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ కన్నం వైష్ణవి






**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** స్థానిక 46 డివిజన్ పరిధిలోని జూబ్లీపురలోని అంగన్ వాడి కేంద్రంలో ఈరోజు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్నకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రం ద్వారా చిన్నారులకు పౌష్టికాహారం ప్రభుత్వం అందిస్తుందని పిల్లలు ఆరోగ్యంగా ఉండేందుకు అంగన్వాడి సిబ్బంది సహకరిస్తున్నారని వారి సేవలను కొనియాడారు. చిన్నపిల్లలకు క్రమం తప్పకుండా టీకాలు వేయించాలని సూచించారు. బడి ఈడు పిల్లలను పాఠశాలలో చేర్పించాలని కోరారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా పిల్లలకు సంస్కారం మరియు ఆహారపు అలవాట్లు మిగతా పోషణ సంబంధిత విషయాలు నేర్పబడతాయి. కావున పిల్లలని అంగన్వాడి కేంద్రాలకు పంపడం ద్వారా వారి భవిష్యత్తు కు బంగారు మాటలు వేసినట్లు అవుతుందని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ సంధ్య హెల్పర్స్ జయలక్ష్మి స్థానిక మహిళలు వెలిశాల స్నేహలత సుధా గాని రాధిక చీర రేణుక కంకల సంధ్య పాల్గొన్నారు.

## మహాలక్ష్మి హ్యాండ్లూమ్స్ షాప్ ని ప్రారంభించిన మున్సిపల్ చైర్పర్సన్

**చౌటుప్పల్, ఏప్రిల్ 20, క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల మండలం, నేలపట్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోడెం రాములు చౌటుప్పల్ మున్సిపాలిటీ విద్యానగర్ లో సోమవారం నూతనంగా ఏర్పాటు చేసిన మహాలక్ష్మి హ్యాండ్లూమ్స్ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్ లు ముఖ్య అతిథులుగా పాల్గొని వారి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బత్తుల వాణి విప్లవ్ కుమార్, మాజీ ఎంపీటీసీ కాసర్ల శ్రీనివాస్ రెడ్డి,నెలపట్ల సర్పంచ్ గంగాపురం వసంత నాగేష్, రావుల స్వామి, నెలపట్ల గ్రామస్తులు,నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.




## 18 వ వార్డు సమస్యలు తీర్చాలని కలెక్టర్ కు వినతిపత్రం అందజేత 18వ వార్డు కౌన్సిలర్ బుడ్డా సురేష్



**చౌటుప్పల్, ఏప్రిల్ 20, క్రైమ్ మిర్రర్::** యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని 18 వార్డులో నెలకొన్న పలు సమస్యలను తీర్చాలని కోరుతూ సోమవారం 18 వార్డు కౌన్సిలర్ బుడ్డా సురేష్ యాదాద్రి జిల్లా కలెక్టర్కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వార్డ్ కౌన్సిలర్ బుడ్డా సురేష్ మాట్లాడుతూ.. 18 వ వార్డులో మంచినీటి సమస్య ఉన్నదని చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ జి వెంకట్రామిరెడ్డి ని కలిసి అనేకమార్లు విన్నవించడం జరిగిందని తెలియజేశారు. అయినా కానీ మున్సిపల్ కమిషనర్ ఎలాంటి చొరవ చూపకుండా వార్డు ప్రజలకు మంచినీటి సౌకర్యం కల్పించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. కాలనీలో చెత్త కుప్పలు ఎక్కడికక్కడ పేరుకుపోయి దోమలు,ఈగలు పెరిగి ప్రజలకు అంటువ్యాధుల బారిన పడుతున్నారని తెలిపారు. 18 వ వార్డుకు కావలసిన కనీస మౌలిక సదుపాయాలు అయినటువంటి మంచినీరు, విద్యుత్ స్తంభాలు, పారిశుద్ధ్య పనులు, మురికి కాలువల శుభ్రత వంటి వాటిని ఏర్పాటు చేయడం గురించి కమిషనర్ కు తెలిపి మూడు నెలలు గడుస్తున్నా ఈ విషయంపై అయన ఎలాంటి స్పందన చేయట్లేదని , 18 వ వార్డు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసే విధంగా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ కలెక్టర్కు వినతిపత్రం ద్వారా కోరడం జరిగిందని కౌన్సిలర్ బుడ్డా సురేష్ తెలిపారు.



## ఉపాధి హామీ పథకం పనులు,చలివేంద్రం ను ప్రారంభించినజూపెడ సర్పంచ్ వనవాసం నరేందర్ రెడ్డి

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** తిరుమలాయపాలెం మండలం లోని జూపెడ గ్రామంలో వెల్లుట్ల కృష్ణ సురేష్ ఇందిరమ్మ ఇంటి స్లాబ్ వేసే కార్యక్రమం, ఉపాధి హామీ పథకం పని ప్రారంభించడం జరిగింది చలివేంద్రం ను సోమవారం ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమం లో జూపెడ సర్పంచ్ వనవాసం నరేందర్ రెడ్డి ఉప సర్పంచ్ రాజశేఖర్ మాజీ ఎంపీటీసీ లంజపల్లి శ్రీనివాస్ వార్డ్ మెంబర్స్ విజయ ప్రభాకర్ రెడ్డి రామ్మూర్తి శ్రీకాంత్ సంపూర్ణ ఉమా వెంకన్న గ్రామ పెద్దలు ఇందుర్తి మల్లారెడ్డి తిప్పారెడ్డి శ్రీనివాస్ రెడ్డి బొల్లికొండ వెంకన్న మంగయ్య గోపాలమిత్ర వీరబాబు గ్రామదీపిక వసంత అంగన్వాడీ టీచర్ పూలమ్మ వెంకన్న మధు లింగరాజు చింటూ నరేష్ శంకర్ మన్సూరు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా దంతూరి మణెమ్మ మల్లయ్య గౌడ్ కుమారుడు అనిల్ నిశ్చితార్థం.





**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 20:** యాదాద్రి భువనగిరి జిల్లా పుణ్యక్షేత్రం వద్ద ఉన్న ఎస్ఎస్కే ఫంక్షన్ హాల్లో దంతూరి మణెమ్మ, మల్లయ్య గౌడ్ దంపతుల కుమారుడు అనిల్ నిశ్చితార్థం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ శుభకార్యానికి సుద్దాల గ్రామ పుర ప్రముఖులు, మహిళ సంఘం సభ్యులు, కుటుంబ సభ్యులు,బంధు మిత్రులు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకను మరింత ఘనంగా తీర్చిదిద్దారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, గ్రామ సర్పంచ్ గడ్డమీది మహోదయ్ గౌడ్, హనుమాన్ ఆలయ కమిటీ చైర్మన్ బత్తిని మహేష్ గౌడ్ తదితరులు పాల్గొని వధూవరులకు ఆశీర్వాదాలు అందించారు. సుద్దాల గ్రామానికి చెందిన ప్రముఖులు, మిత్రులు, శ్రేయభిలాషులు కూడా హాజరై తమ శుభాకాంక్షలు తెలిపారు. సంప్రదాయబద్ధంగా నిర్వహించిన ఈ నిశ్చితార్థ వేడుకలో వేదికను అద్భుతంగా అలంకరించగా, సంగీతం, ఆతిథ్య ఏర్పాట్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అతిథులకు రుచికరమైన విందు ఏర్పాటు చేసి సత్కరించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు తమ ఆనందాన్ని పంచుకుంటూ, కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# ఫ్యాబ్ సిటీలో భూ నిర్వాసితుల వంటావార్పు





రైతులకు న్యాయం జరిగే వరకు భు పోరాటం ఆగదు...!

ప్రభుత్వం ఇచ్చిన ప్లాట్లను ఎలాంటి కేసులు లేని స్థలానికి మార్చాలని రైతుల డిమాండ్...!

ప్లాట్ల కోసం జేసిబి తో భూమిని చదును చేస్తున్న రావిర్యాల, జన్నాయి గూడ భూ నిర్వాసితులు

అధికారులు స్పంధించి న్యాయం చేయకుంటే ఆమరణ దీక్షలు చేస్తాం...!

**మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం మండల పరిధిలోని రావిర్యాల,జన్నాయిగూడ రైతులు ఫ్యాబ్ సిటీలో వ్యవసాయ భూములు కోల్పోయి 22 సంవత్సరాలు గడుస్తున్న వారికి ప్రభుత్వం ఎలాంటి నష్టపరిహారం ఇవ్వకపో వడంతో నాల్గు రోజుల నుండి ఫ్యాబ్ సిటీలో ఖాళీ స్థలంలో టెంట్ వేసి నిరసన వ్యక్తం చేస్తున్నారు. కొంతమందికి ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేశారు, కాని రిజిస్ట్రేషన్ చేసిన సర్వే నంబర్లలో కేసులు ఉన్నాయని రిజిస్ట్రేషన్లు నిలిపివేయడం జరిగింది ఆపిన రిజిస్ట్రేషన్లు వెంటనే ప్రారంభించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. నాల్గు రోజుల నుండి టెంట్ వేసుకొని నిరసన తెలుపుతున్న అధికారుల నుండి ఎలాంటి స్పందన రాకపోవడంతో సోమవారం ఖాళీ స్థలంలో జేసిబి తో భూమిని చదును చేసి ప్లాట్లు ఏర్పాటు చేయడానికి ప్రయత్నిస్తున్న భూ నిర్వాసితులు. రైతులను న్యాయం జరిగే వరకు వంట వార్పు కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగిస్తామని రైతులు డిమాండ్ చేశారు.

## ప్రశాంతంగా ప్రారంభమైన ఓపెన్ ఎస్సెస్సీ, ఇంటర్ పరీక్షలు

### ఐదు కేంద్రాల్లో నిర్వహణ

### ఎస్సెస్సీకి 352, ఇంటర్‌కు 437 మంది హాజరు

### చూసిరాతలపై అభ్యర్థుల ఆరోపణలు

మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, ఏప్రిల్ 20: మిర్యాలగూడ పట్టణంలో ఓపెన్ స్కూల్ ఎస్సెస్సీ, ఓపెన్ ఇంటర్మీడియట్ పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. పట్టణంలోని ఐదు పరీక్ష కేంద్రాలలో ఈ పరీక్షలు నిర్వహించారు. ఓపెన్ ఎస్సెస్సీ పరీక్షలకు నమోదు చేసుకున్న 412 మందిలో 352 మంది హాజరైనట్లు మండల విద్యాధికారి డి.ధర్మనాయక్ తెలిపారు. అలాగే ఓపెన్ ఇంటర్మీడియట్ పరీక్షలకు 494 మందికి గాను 437 మంది పరీక్షలకు హాజరయ్యారని పేర్కొన్నారు. ఎస్సెస్సీ పరీక్షలు రెండు కేంద్రాలలో, ఇంటర్మీడియట్ పరీక్షలు మూడు కేంద్రాలలో నిర్వహించగా అన్ని కేంద్రాల్లో పరీక్షలు ఎలాంటి అంతరాయం లేకుండా ప్రశాంతంగా జరిగినట్లు ఎంఈఓ తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోలేదని ఆయన చెప్పారు. అయితే కొందరు అభ్యర్థులు పరీక్షల సమయంలో చూసిరాతలు జరిగినట్లు ఆరోపించారు. కింది స్థాయి ఉద్యోగాల్లో పనిచేస్తున్న కొందరు పదోన్నతుల కోసం ఇతరులతో పరీక్షలు రాయించినట్టు కూడా సమాచారం ఉందని పరీక్షలకు హాజరైన వారిలో కొందరు పేర్కొన్నారు.

## మిర్యాలగూడ మున్సిపల్ కో--ఆప్షన్ సభ్యుల ఎన్నికకు దరఖాస్తుల వెల్లువ

### సోమవారం ఆరుగురు దరఖాస్తు .. ఇప్పటివరకు మొత్తం 10 మంది అభ్యర్థులు



మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, ఏప్రిల్ 20: మిర్యాలగూడ మున్సిపాలిటీలో నలుగురు కో--ఆప్షన్ సభ్యుల ఎంపిక కోసం దరఖాస్తులు వెల్లువెత్తుతున్నాయి. సోమవారం ఒక్కరోజే ఆరుగురు అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవడంతో ఇప్పటివరకు మొత్తం 10 దరఖాస్తులు అందినట్లు మున్సిపల్ కమిషనర్ జి. శ్రీనివాస్ తెలిపారు. సోమవారం అనుభవజ్ఞుల కోటా కింద ఉబ్బపల్లి కాశయ్య, ఎస్. జగన్మోహన్ రావు, మరో అభ్యర్థి దరఖాస్తు చేసుకున్నారు. మైనారిటీ కోటా కింద ఎండి. ఫక్రుద్దీన్ అస్లాం, మైనారిటీ మహిళ కోటాలో మాజీ కౌన్సిలర్ సాదేఖ బేగం, మైనారిటీ జనరల్ కింద ఎండి. అబ్దుల్ ఖాదర్ దరఖాస్తు సమర్పించినట్లు అధికారులు తెలిపారు. అభ్యర్థుల దరఖాస్తులను మేనేజర్, ఎన్నికల అధికారి జ్ఞానేశ్వరి స్వీకరించారు. కో--ఆప్షన్ సభ్యుల ఎంపిక ప్రక్రియపై ఆసక్తి పెరుగుతున్న నేపథ్యంలో మరికొంతమంది కూడా దరఖాస్తు చేసే అవకాశముందని అధికారులు పేర్కొన్నారు.

# సమాజంలో అంగన్వాడి చిన్నదైన... బాధ్యత మాత్రం పెద్దది

## అంగన్వాడి టీచర్ల సమస్యలను ముఖ్యమంత్రి గారితో మాట్లాడి పరిష్కారానికి కృషి చేస్తా

## అంగన్వాడీ టీచర్లకు సూపర్వైజర్లకు మొబైల్ ఫోన్ల పంపిణీ





**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** గత పాలకుల పాలనలో ప్రజా సమస్యలను నేరుగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి చర్చించే స్వేచ్ఛ ఎమ్మెల్యేలు ఎంపీలకు ఉండేది కాదని ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏ చిన్న ప్రజా సమస్యలైనా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి చర్చించే స్వేచ్ఛ ఎమ్మెల్యేలకు ఇతర ప్రజాప్రతినిధులకు ఉందని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా పనిచేస్తున్న 357 మంది అంగన్వాడీ టీచర్లకు సూపర్వైజర్లకు మొబైల్ ఫోన్లను ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంతో కలిసి మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ప్రారంభించారు.. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కేంద్రాలలో చదువుకుంటున్న చిన్నారులకు యూనిఫార్మ్ ను అందజేశారు. అంగన్వాడీ టీచర్లు సమాజంలో గురుతల బాధ్యతను నిర్వహిస్తున్నారని పేరుకు వాళ్లు చేసే పోస్ట్ చిన్నదైనా బాధ్యతలు మాత్రం పెద్దవన్నారు... ఆరు సంవత్సరాల లోపు బాల బాలికల ను కన్నతల్లు లాగా కంటికి రెప్పలా చూసుకుంటున్నారని వారికి ప్రభుత్వం ఎంత చేసిన తక్కువేనన్నారు.. అంగన్వాడీ టీచర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యమంత్రి గారి దృష్టికి నేరుగా తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు... అనంతరం అంగన్వాడీ టీచర్లు ఏర్పాటుచేసిన పౌష్టికాహార స్టాల్సుని సందర్శించి సొంతంగా తయారుచేసిన పౌష్టికాహార పదార్థాలను రుచి చూశారు.. ఈ కార్యక్రమంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులు, వివిధ మండలాలకు చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు....



## మే 12వ తేదీన హైదరాబాదులోని జలవిహార్ లో జరుగునున్న జన స్రవంతి పార్టీ నాలుగవ ప్లేనరీ..

**క్రైమ్ మిర్రర్ పాలేరు ఏప్రిల్ 20:** మే 12 వ తేదిన హైదరాబాద్ లోని జలవిహార్ లో జరుగునున్న తెలంగాణ జన స్రవంతి పార్టీ 4వ ప్లేనరీ జయప్రదం చేయాలంటూ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలేరు నియోజకవర్గ,ఇంచార్జ్ గోపగాని శంకరరావు, జిల్లా నాయకులు మండల మాదాసు శ్రీనివాసరావు మరియు మండల నాయకులు తీగ రాములు మందడపూడి వెంకటేశ్వరావు,రఘునాధపాలెం మండల అధ్యక్షులు రాగం పాపారావు సహా, 20, మంది కార్యకర్తలు పాల్గొని వాల్ పోస్టర్లు విడుదల చేసి కర్ర పత్రములు పంచడం జరిగినది. అనేక ఒడిదుడుకులు ఎదుర్కొని కోదండ రాం నేపధ్యములో పార్టీలో నిలబడి ప్రజా సమస్యలను పోరాడి సాధించుకుందాం మే 12 వ తారీకు జరుగునున్న ప్లేనరీ తో ఉద్యమ కార్యకర్తలు గా పనిచేసి పార్టీని గ్రామస్థాయి నుండి జిల్లాస్థాయిగా పరిష్కపరచాలని గోపగాని శంకర్రావు కార్యకర్తలు కోరారు ప్రధాన రాజకీయాలను నెరవేర్చటానికి కోదండరాం సారథ్యంలో ఏప్రిల్ 29న పార్టీ ఏర్పడుతుందని అదే స్ఫూర్తితో పార్టీ శ్రేయులు కోదండ రాం ని బలపరచాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమములో పాల్గొన్నవారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకర్రావు, జిల్లా నాయకులు మాదాసు శ్రీనివాసరావు, మందడి వెంకటేశ్వరావు,తీగ రాములు,ధనమూర్తి,కస్తూరి మల్సూరు,గుగులోతు ఆంజనేయులు,సురగాని యాకయ్య, అమ్మటి వెంకటేశ్వర్లు, కర్లపూడి కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## సద్గురు సంత్ సేవాలాల్ మహారాజు 287వ జయంతి





**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** సద్గురు సంత్ సేవాలాల్ మహారాజు 287వ జయంతిని పురస్కరించుకొని మోకిల తాండకు చెందిన యువజనులు వర్త్య మోహన్ నాయక్, వర్త్య మల్లు నాయక్ సోమవారం పాఠశాల విద్యార్థులకు 100 నోటు పుస్తకాలను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేము చదువుకున్న మా తాండ పాఠశాలకు మా వంతు కర్తవ్యంగా విద్యార్థులకు ఇతోధికంగా సహాయం చేయాలనే ఉద్దేశంతో... ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు తెలియజేశారు భవిష్యత్తులో మా పరంగా పాఠశాలకు.. సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. విద్యార్థులు అందరూ కంప్యూటర్ విద్య నందు నైపుణ్యాన్ని, మెళకువలను పొందెందుకు వీలుగా త్వరలో ఒక కంప్యూటర్ ను అందజేయనున్నట్లు వారు తెలిపారు. వారిని పాఠశాల విద్యార్థులు మరియు ఉపాధ్యాయుల బృందం తరఫున శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేయడం జరిగింది

## శంకర్ పల్లి లో బసవేశ్వర మహారాజ్ జయంతి వేడుకలు

### వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాసెట్టి చంద్రమోహన్

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** సోమవారం శంకర్పల్లిలోని బసవేశ్వర జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శంకర్పల్లి మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్ హాజరయ్యారు. బసవేశ్వర జయంతి సందర్భంగా శంకర్పల్లిలోని ఆయన విగ్రహానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వీరశైవ సమాజం సభ్యులు నాయకులు పాల్గొన్నారు.



# సేవలకు సన్మానం.. విధేయతకు వీడ్కోలు



## సింగరేణి థర్మల్ ప్లాంట్ ఈఈ భార్గవ్‌కు ఘన సత్కారం

### ఎన్టీపీసీ డిప్యూటీ మేనేజర్‌గా ఎంపికపై అభినందనలు వెల్లువ

**జైపూర్ ఏప్రిల్ 20 (క్రైమ్ మిర్రర్):** సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం (ఎస్టీపీపీ)లో కంట్రోల్స్ అండ్ ఇన్స్ట్రుమెంటేషన్ (సీ అండ్ ఐ) విభాగంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న వి.భార్గవ్ సేవలు ఆదర్శప్రాయమని ప్లాంట్ కార్యనిర్వాహక సంచాలకులు సిహెచ్. చిరంజీవి తెలిపారు. ఇటీవల ఎన్టీపీసీలో డిప్యూటీ మేనేజర్‌గా ఎంపికైన ఆయన ప్లాంట్ నుంచి వెళ్లనున్న సందర్భంగా సోమవారం పరిపాలనా భవనంలోని సమావేశ మందిరంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈడీ చిరంజీవి మాట్లాడుతూ 2013 డిసెంబర్‌లో సింగరేణిలో చేరిన భార్గవ్,గత 12 ఏళ్లుగా సీ అండ్ ఐ విభాగంలో కీలక బాధ్యతలు నిర్వహిస్తూ ప్లాంట్ అభివృద్ధికి తోడ్పడ్డారని అన్నారు. ముఖ్యంగా పైఅధికారి అందుబాటులో లేని క్లిష్ట సమయంలోనూ విభాగాన్ని సమర్థంగా నడిపించి ప్లాంట్ కార్యకలాపాలు అంతరాయం లేకుండా కొనసాగించిన తీరు ప్రశంసనీయమని పేర్కొన్నారు. భార్గవ్ ప్రతిభను గుర్తిస్తూ 2022లో కొత్తగూడెంలో జరిగిన తెలంగాణ ఆవిర్భావ వేడుకలులో 'ఉత్తమ అధికారి' అవార్డు అందుకున్నారని గుర్తుచేశారు. అనంతరం పలువురు అధికారులు, ఉద్యోగులు భార్గవ్‌తో తమ అనుభవాలను పంచుకున్నారు. ఆయన లోటు పూడ్చలేనిదని పేర్కొంటూ,కొత్త బాధ్యతల్లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జీఎం పీసీఎస్ మదన్ మోహన్,సీఎంఓఏఐ బ్రాంచ్ ప్రెసిడెంట్ డి. పంతులు,డీజీఎంలు శివప్రసాద్,వేణుగోపాల్, సంతోష్ కుమార్,కిరణ్ బాబు,ఎస్ఈ రాము,డాక్టర్ జానకి,మేనేజర్ చంద్రమణి తదితరులు పాల్గొన్నారు.



## నగర కాంగ్రెస్ కమిటి మాజీ అధ్యక్షులు స్వర్గీయ జావేద్ కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ రాజ్యసభ సభ్యులు వి హనుమంతరావు

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ఇటీవల ప్రమాదంలో అకాలమరణం పొందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ లో కీలకనేత నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా 10 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ కొరకు పనిచేసిన స్వర్గీయ మహ్మద్ జావేద్ కుటుంబ సభ్యులను జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ వైరా నియోజకవర్గ శాసనసభ సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ రాష్ట్ర నాయకులు నాగుబండి రాంబాబు రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ రాష్ట్ర ఇంచార్జి సుభాష్ యాత్రా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు బొల్లు కిషన్ లక్ష్మణ్ యాదవ్ అప్సర్ యూసఫ్ జై కొత్తా సీతారాములు జహంగీర్ లతో కలిసి జావేద్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా హనుమంతరావు గారు మాట్లాడుతూ జావేద్ అకాల మరణం కాంగ్రెస్ పార్టీకి ముఖ్యంగా ఖమ్మం నగర కాంగ్రెస్ పార్టీకివ్ తీరనిలోటని జావేద్ క్రమశిక్షణ గల నాయకుడని కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో పనిచేసిన వ్యక్తని అందరితో కలివిడిగా ఉంటూ పార్టీకి ఎనలేని సేవలు అందించిన ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. అదే విధంగా పార్టీలో వారి కుటుంబ సభ్యులకు తగిన ప్రాతినిధ్యం కల్పిస్తామని కాంగ్రెస్ అధినాయకుల ద్వారా తగు ప్రాతినిధ్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ గౌస్ జిల్లా ఓ బి సి సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు ముక్రం అలీ ఖాన్ అవేజ్ కార్పొరేటర్లు మలీదు వేంకటేశ్వరరావు లకావత్ సైదులు నాయక్ మిక్కిలినేని నరేందర్ నగర కాంగ్రెస్ నాయకులు జాకీర్ హుస్సేన్ రఫీ కరుణాకర్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.







Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.